


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 31, జనవరి 2025 — 16 పేజీలు


## ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల అందజేత



16లో.. జిల్లా కలెక్టర్‌షేక్ రిజ్వాన్‌బాషా

77 ఏండ్ల పాలనలో నలిగిన బీసీలు..

ఇకనైనా ఏకం కావలనే ఆలోచన మొదలైంది..

రేపటి బీసీ రాజకీయ యుద్ధ భేరికీ ఉత్కంఠ..




2 లో..

# బీసీల్లో మొదలైన అంతర్మథనం..

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త :** స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడిచినా బీసీలలో రాజకీయ చైతన్యం రాలేదు అనేది నిజం. అమాస పున్నానికి అక్కడక్కడ ఎవరో ఒక్కరు బీసీలు ఏకం కావాలి, దేశంలో బీసీల జనాభా 65 శాతం. మన ఓట్లు మనమే వేసుకుంటే మనమే రాజ్యాధికారం చేయచ్చు అని అంటుంటారు. అక్కడ అక్కడ బీసీల మనస్సు పొరల్లో ఎక్కిస్తుంటారు. ప్రయత్నాలు చేస్తున్నారు. అప్పుడే ఓ పెద్దొర సీను లోకి వచ్చి ఒక్క బిస్కట్ వేయగానే ఉద్యమం నీరుగారి పోతున్న ఘట్టాలు ఎన్నో చూశారు. అప్పుడే అందరి ఆవేశాలు చల్లారి యాద రాజ తథ మంత్రి అన్నట్లు బీసీలు స్వంత పనుల్లో బిజీగా ఉంటారు. ఇలా చాల సంవత్సరాల కాలం నుండి జరుగుతున్న తంతు. ఇది గమనించిన సామాన్య బీ సీ బిడ్డా ఏమున్నదిలే మన బతుకులు ఇంతే అంటూ నిట్టూరుస్తూ గులుక్కుంటారు. ఎన్నికల ముందు ఇలానే వస్తుంటారు పోతుంటారు.

## డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

### ఆర్గనైజన్ మరియు హోంగార్డ్స్ అడిషినల్ డీజీపీ స్వాతి లాక్రా

**వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త:** డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆర్గనైజన్ మరియు హోంగార్డ్స్ అడిషినల్ డీజీపీ అధికారులకు సూచించారు. వార్షిక తనీఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ తనీఖీకై గురువారం ఉదయం పోలీస్ అతిధి గృహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీకి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ..



16లో..



16లో..

## కాంగ్రెస్ పార్టీవి 420 వాగ్ధానాలు

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాత వార్త:** గురువారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని గాంధీ మహాత్మ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేషారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు.పార్టీ అధికారం రావడానికి మోసపూరితమైన 420 వాగ్దానాలు చేసి 420 రోజులు కావస్తున్న నేటికి అమలు లేదని ములుగు జిల్లా వెంకటాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నిరసన వ్యక్తం చేసింది. అనంతరం మండల తహసిల్దార్ కు బిఆర్ఎస్ శ్రేణులు వినతి పత్రాన్ని అందజేశారు. ఎన్నికల్లో విజయం సాధించి అదికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన హామీలపై ...

మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని విమర్శలు..

గాంధీ మహాత్మ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేత...

కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేసి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి...

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంపా.రాంబాబు.

## నెరవేరిన ఘన్‌పూర్ ప్రజల చిరకాల వాంఛ

రేపు డివిజన్ కేంద్రంలో కోర్టుభవనం ప్రారంభం

జిల్లా జడ్జి డి.రవీంద్ర శర్మ




16లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ఎంతోకాలంగా ఎదురుచూసునతన్న స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంత ప్రజల చిరకాలం వాంఛ ఎట్టకేలకు నెరవేరినట్లు అయ్యిందని, కక్షి దారులకు సొమ్ముతోపాటు సమయం వృధాకాకుండా కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కోర్టు భవనం ప్రారంభిస్తున్నట్లు జిల్లా జడ్జి డి.రవీంద్ర శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘన్పూర్..

# బీసీల్లో మొదలైన అంతర్మథనం..

మొదటిపేజీ తరువాయి

పట్టు పట్టి చివరిదాకా పోరాటాలు చేసిన దాఖలాలు లేవు. చెప్పుకోవడానికి సాధించిన ఘనత ఏమి లేదు అనే అభిప్రాయం ప్రతి బీ సీ బిడ్డ మనస్సు పొరల్లో ఊగిస లాడుతుంది. ఇప్పటికైనా బీ సీ ల్లో అంతర్మధనం మొదలయ్యింది. 77 సంవత్సరాల కాలంలో బీ సీ లు నలిగిన తీరు ఒక్క తాటి మీదికి రావాలనే ఆలోచన మొదలైంది. రేపు జరగ బోయే బీ సీ రాజకీయ యుద్ధ భేరీ పై ఉత్కంఠ నెలకొంది, అందరి చూపు ఆ సభ సక్సెస్ పైనే ఉంది.

ఫిబ్రవరి 2 హన్మకొండ జిల్లా కేంద్రంలో జరిగే బీసీ రాజకీయ యుద్ధ భేరి హలో బీ సీ చలో వరంగల్ సభ ఏం ఎల్ సి తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో జరగనున్నది. ప్రధానంగా అన్ని బీ సీ కుల సంఘాలు ఏకం కావాలి అని, సభలో పాల్గొనాలని ప్రయత్నాలు చేస్తున్నారు. సభలో ప్రధానమైన దిమాండ్లు 1. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, 2.బీ సీ నిరుద్యోగ పాలిట శాపంగా మారిన ఈ డబ్లు స్ వెంటనే రద్దు చేయాలి,3.బీ సీ ల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం తీసుక రావాలి అని 4.బీ సీ విద్యార్థులకు పూర్తి ఫీజ్ రి ఎంబర్స్ మెంట్ చెల్లించాలని 5. చేతి కుల వృతులను పరిశ్రమ ల గుర్తించాలని ప్రధాన అజెండా తో ఈ సభ జరగనుంది. గడిచింది గడిచింది ఇకనైనా బీ సీ లు ఏకం కావాలి అని అన్ని కులాలు మదన పడుతున్నట్టు చర్చ హన్మకొండ జిల్లా కేంద్రంలో నడుస్తున్నది. రాష్ట్ర నలులల నుండి అన్ని కులాల నాయకులు హాజరు కానున్నారు. ఎన్నికలే లక్ష్యంగా కాకుండా ప్రతి బీ సీ బిడ్డా ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ సభ నిలుస్తుందని మేదావులు, బీ సీ శ్రేయోభిలాషులు అంటున్నారు.

**అగ్రవర్ణాల్లో గుబులు మొదలయింది...**

నిన్న మొన్నటి లెక్క కాదు, ఇది బీ సీ గర్జన సభ అగ్ర కులాల్లో గుబులు మొదలయింది అని నగరం లో చర్చ జరుగుతుంది. ఈ సారి రాష్ట్రం మొత్తం, అన్ని బీ సీ కులాలు ఏకం అవుతున్నట్టు సంకేతాలు కనిపిస్తున్నాయి. బి సి ప్రముఖులే కాకుండా అన్ని వర్గాల ప్రజలు పల్గొననున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటి వరకూ రెండే కులాలు పాలించిన తీరుపై బీ సీ లు మండి పడుతున్నారు. అందరం ఏకమైతే సాధించలేనిది ఏదీ ఉండదు అని నిరూపించపోతున్నారు. ఈ సభ ద్వారా రాష్ట్రం, దేశం నలుమూలల కు గట్టి ప్రతి ధ్వని వినపడేటట్టు ప్రయత్నాలు చేస్తున్నారు. హక్కుల కోసం పోరాడితే పోయేదేమీ లేదు అని ముక్త కంఠంతో సభ దద్ధరిల్లి సక్సెస్ కానున్నట్లు సమాచారం.

## కేసముద్రంలో గాంధీ వర్ధంతి

**కేసముద్రం, జనవరి 30, ప్రభాతవార్త**



కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని గురువారం కేసముద్రంలో నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్రం కొరకు ఆయన పాటుపడిన తీరును గుర్తు చేసుకున్నారు. ఆయన చరిత్రను రాబోయే తరాల వారికి కూడా పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, గుగులోతు దస్రునాయక్, సురేష్‌నాయక్, ఎఎంసి డైరెక్టర్లు అయూబ్‌ఖాన్, యాదగిరి, పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభురాణి, విజేందర్‌రెడ్డి, వీరేష్, రియాజ్‌ఖాన్, తాజుద్దీన్, సురేష్, సుధాకర్, వెంకటేష్, నర్సయ్య, నిరంజన్, నవాజ్ పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజనం కొరకు విరాళం



**కేసముద్రం, జనవరి 30, ప్రభాతవార్త**

కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా అందిస్తున్న మధ్యాహ్నభోజన కార్యక్రమ నిర్వహణ కొరకు వేం ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.50వేలు విరాళంగా అందజేసారు. వేం పురుషోత్తంరెడ్డి జ్ఞాపకార్థం వేం ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి, వనరుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్న క్రమంలో కళాశాల విద్యార్థులను వార్షిక పరీక్షల దిశగా ప్రోత్సహించేందుకు మధ్యాహ్నభోజనం కొరకు తమ వంతు సాయమందిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేరాల శ్రీనివాస్, వీరభద్రం, పోలేపల్లి వెంకట్‌రెడ్డి, నాగరాజు, ప్రవీణ్, నవాజ్‌అహ్మద్, ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్‌తో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

నిత్యం విధుల్లో నిమగ్నమయ్యే ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇటీవల పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్ మృతి చెందగా.. గురువారం సంతాప సభను జెడ్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, అదనపు కలెక్టం (స్థానిక సంస్థలు) ప్రపుల్ దేశాయ్.. చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మోనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ ఈతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం



**కేసముద్రం, జనవరి 30, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన సురేష్‌నాయక్‌ను కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు, సమ్మిగౌడ్‌ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్యగౌడ్ గురువారం అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈమేరకు గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సురేష్‌నాయక్ నియామకం పట్ల సమ్మయ్యగౌడ్ హర్షం వ్యక్తం చేసారు. శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్‌కుమార్, వీరేష్‌యాదవ్, రియాజ్‌ఖాన్, నరేష్ పాల్గొన్నారు.

## గురుకులంలో ఫుడ్ పాయిజనింగ్

**పలువురు విద్యార్థులకు అస్వస్థత.. ఆలస్యంగా వెలుగులోకి**

**కేసముద్రం, జనవరి 30**

మండల కేంద్రంలోని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫుడ్ పాయిజన్ అయిన విషయాన్ని బయటకు తెలియకుండా ప్రిన్సిపాల్, వార్డెన్ గోప్యంగా ఉంచారు. గురుకుల పాఠశాలలో ఈ నెల 28న ఉదయం విద్యార్థినీలకు కిచిడి అందించారు. 6వ తరగతి చదువుతున్న అలావత్ సంజన అల్పహారం తీసుకుంటుండగా వాంతులు చేసుకుంది. గురుకుల పాఠశాలలో నర్స్ మందులు అందించారు. సంజనకు వాంతులు తగ్గకపోవతో సంజన తండ్రి కి సమాచారం అందించారు. ఈ నెల 28న గురుకుల పాఠశాలకు వచ్చి తన కుమార్తెను ఇంటికి తీసుకవెళ్లారు. ఇంటి వద్ద సంజనకు వాంతులు, వీరేచనాలు కావడం తో ఈ నెల 29న కేసముద్రం మండల కేంద్రంలోని ప్రయివేట్ హాస్పటల్లో చికిత్స చేయించారు, సంజనకు వాంతులు, విరేచనాలు తగ్గకపోవడంతో చికిత్స కోసం గురువారం మహబూబాబాద్లోని ఏరియా హాస్పటల్కు తీసుకవచ్చారు. అన్నంలో పురుగులు వచ్చినవి: సంజన, విద్యార్థినీ ఈ నెల 28న ఉదయం జీరా రైస్ ఇచ్చారు. పాఠశాల సమయం కావస్తుండటంతో కిచిడి త్వర త్వరగా తింటుండగా ఒక్క సారిగా అన్నంలో పురుగు కనిపించింది. దీంతో వెంటనే వాంతులు చేసుకున్నాను. మా నాన్నను పిలిపించి ఇంటికి పంపించారు. కేసముద్రంలో ప్రయివేట్ హాస్పటల్లో చికిత్స చేయించుకున్నాను. అయినప్పటికి వాంతులు, విరేచనాలు తగ్గకపోవడం కారణంగా మహబూబాబాద్ తీసుకవచ్చారు. నాతో పాటు మరో 10 మంది విద్యార్థినీలకు కూడా వాంతులు అయినవి.



## కాంగ్రెస్ పార్టీవి 420 వాగ్దానాలు...







మొదటిపేజీ తరువాయి

రకరకాల సాకులతో కాల యాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పథకాలను అమలు చేయలేక లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్ నేతలు అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. గాంధీ మహాత్మ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేషారు పేర్కొన్నారు. రైతు భరోసా 2 లక్షల రుణమాఫీ, మహిళల ఖాతాలలో డబ్బులు జమ, ఇంకా అనేక మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేసి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని బిఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు బరోసా ఇంకా అనేక వాగ్దానాలు కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయని పేర్కొన్నారు. రైతు భరోసా, రైతు బంధు పై రకరకాల ప్రకటనలు చేస్తున్నారని నేటి వరకు రైతులు ఖాతాలో డబ్బులు పడలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బిఆర్ఎస్ పార్టీపై విందలు వేస్తున్నారని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంపా రాంబాబు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడవర్తి.నరసింహమూర్తి, నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, డర్ర దామోదర్, సీనియర్ నాయకులు న్యాయవాది రవికుమార్, మాజీ సర్పంచ్ ఆదిలక్ష్మి, మాజీ ఎంపిటిసి సాంబశివరావు, జాగర శాంతమూర్తి యాదవ్, జాగర శివాజీ యాదవ్, గడ్డం. వివేక్, జానకమ్మ ఇంకా పలువురు కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ రీజినల్ కార్యదర్శి ఎమ్మెస్ నారాయణ మరణం

**యూనియన్ కు తీరని లోటు**

**ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వీకే స్వామి**



**జనవరి 30, ప్రభాతవార్త**

**బాలసముద్రం :**

గురువారం ఉదయం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ రీజినల్ కార్యదర్శి ఎమ్మెస్ నారాయణ మరణం ఎంప్లాయిస్ యూనియన్ కు ఆర్టీసీ కార్మిక వర్గానికి తీరనిలోటని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వికె స్వామి అన్నారు. ఆర్టీసీ వరంగల్ రీజినల్ కార్యదర్శిగా ఉన్నప్పుడు కార్మికులకు ఎనలేని సేవలందించిన దర్శకుడని, కష్టాల్లో ఉన్న వారిని తన సొంత మనుషులుగా భావించి యూనియన్లకు అతీతంగా పనిచేసి కష్టాల్లో ఉన్న అనేక మంది కార్మికుల జీవితం బాగుండాలని అనేక కేసులలో అధికారం మెప్పించి అప్పీళ్ళలో ఉన్న అనేక మంది కార్మికులకు యూనియన్ పరంగా తిరిగి ఉద్యోగాలు ఇప్పించి సేవలందించిన మహానుభావుడు అని కొనియాడారు. వారి మరణం యావత్ ఆర్టీసీ కార్మిక వర్గానికి ఎంప్లాయిస్ యూనియన్ కు తీరనిలోటని, ఎంప్లాయిస్ యూనియన్ తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వీకే స్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

మహబూబాబాద్ టౌన్,జనవరి30,(ప్రభాతవార్త):



అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతిచెందిన సంఘటన గురువారం జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం జిల్లా నర్సిపట్నం చాకలి కాలనికి చెందిన పనాస పతాంజలి పవన్ ప్రేమ్ కుమార్ బుధవారం రాత్రి పట్టణంలోని శివప్రియ లాడ్జిలో రూం తీసుకున్నాడు. లాడ్జి సిబ్బంది గది శుభ్రం చేయడానికి వెళ్లగా డోర్ తీయకపోవడంతో కిటికీలోంచి చూడగా ఉరి వేసుకొని మృతిచెంది ఉన్నట్లు తెలిపారు. లాడ్జి యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు పౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్,జనవరి30,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సీరోలు మండలం రేకులతండా, తునికిచెట్టుతండా, వస్రాంతండా, గుజిలితండాలో సీరోలు పోలీసులతో కలిసి సంయుక్తంగా సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుగురు ముద్దాయిలపై కేసులు నమోదు చేసి 30లీటర్ల సారాయి సీజ్ చేసి, 600లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి తహశీల్దారు ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐలు చిరంజీవి, నాగేశ్వర్‌రావు, నీరజ, ఎస్సైలు చంద్రశేఖర్, మౌనిక, కిరిటి, సీరోలు ఎస్సై నాగేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మరిపెడను కుష్టువ్యాధి రహిత మండలంగా తీర్చిదిద్దాలి

మరిపెడ,జనవరి30,(ప్రభాతవార్త):

మరిపెడ మండలాన్ని కుష్టువ్యాధి రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు మండల ప్రజలు సహకరించాలని మరిపెడ ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని గాంధీజీ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన పక్షోత్సవాల్లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి ఫిబ్రవరి 13వరకు జరిగే కుష్టువ్యాధి సర్వే గురించి అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. కుష్టువ్యాధిగ్రస్తులపై వివక్ష చూపరాదన్నారు. కుష్టువ్యాధి గాలి ద్వారా, సన్నిహిత సాన్నిత్యం వల్ల ఒకరి నుండి మరోకరికి వ్యాపిస్తుందన్నారు. వ్యాధి లక్షణాలు చర్మంమీద కందిన లేదా రంగు మారిన మచ్చలు, స్పర్శ లేకపోవడం, చర్మంపై బొడిపెలు, పొడిబారిన, గట్టిబడిన చర్మం, కనురెప్ప వెంట్రుకలు, కనుబొమ్మలు దెబ్బతినడం, వేళ్ల చిన్నగా అవడం, కండరాల బలహీనత, శ్వాసనాళ క్షీణత ఉంటాయన్నారు. త్వరగా గుర్తించి 6 నుండి 12నెలల వరకు చికిత్స తీసుకుంటే త్వరగా కొలుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, హెల్త్ సూపర్‌వైజర్‌లు కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మి, పల్లెదవాఖాన సిబ్బంది సాయిశ్రీ, సిరి, సతీష్, ఉపేంద్ర, సరిత, అఖిల, తరణి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ప్రవీణ్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.






## దేశాభివృద్ధిలో యువతదే కీలకపాత్ర

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 30 (ప్రభాతవార్త :

అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహిస్తున్న ఖేలో భారత్ క్రీడోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి కబడ్డీ, క్రికెట్ ఫైనల్ పోటీలను ప్రారంభించారు. అనంతరం వీసి మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర అని, యువత మత్తు,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మలరాజేష్, సాయికుమార్, శివకుమార్,పూజ, హరికృష్ణ, ప్రశాంత్,కిరణ్ సతీష్, రాజ్ కుమార్ మరియు ఇతర కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఔషధరంగంలో యువ పరిశోధకులు ముందుకురావాలి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 30 (ప్రభాతవార్త :



ఔషధరంగంలో యువపరిశోధకులు ముందుకు రావాలి" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. ప్రసాద్ అధ్యక్షతన విశ్వవిద్యాలయ యు.జి.సి. యూనిట్, అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ టీచర్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణా వారి సంయుక్తంగా నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సు రీసెంట్ అడ్వాన్స్స్ ఇన్ ఫార్మస్యుటికల్ సైన్సెస్‌లో ముఖ్య అతిథిగా విచేసి ప్రసంగించారు. జ్ఞానంతోపాటు వైఖరిముఖ్యం అన్నారు. పరిశోధనలలో టాస్కులతో ముందుకు వెళ్ళాలన్నారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలకు 50సంవత్సరాల గొప్ప వారసత్వం ఉందని, దానిని యువ విద్యార్థులు కొనసాగించాలి అన్నారు. డిటెన్షన్ విధానం రద్దు చేయాలనటం బాధాకరం అన్నారు. నాందేడ్, శ్రీ రామానంద్ తీర్థ్ మరాట్వాడ యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆచార్యులు ఆచార్య శశికాంత్ సి. ధవాలే"ఇన్నోవేటివ్ డిస్కవరీ అప్రోచెస్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ కాంప్లమెంటరీ అండ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్" అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. ఆచార్య సమ్మయ్య ఫార్మసీ డీన్, అధ్యాపకులు, విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో గాంధీ వర్ధంతి కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 30 (ప్రభాతవార్త :



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర పోరాటానికి గాంధీ అనుసరించిన మార్గాలు నేడు యువత అనుసరించాలన్నారు. దేశానికి స్వాతంత్రం రావడానికి ఎందరో మహా నాయకులు తమ సర్వస్వాన్ని ధారపోసి పోరాటం చేసినారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్ర విభాగంలో విస్తరణ ఉపన్యాసం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 30 (ప్రభాతవార్త :



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గురువారం రసాయన శాస్త్ర భాగంలో విశ్రాంతి ఆచార్యులు సంజీవరెడ్డి చే విస్తరణ ఉపన్యాసం నిర్వహించారు. పారిశ్రామిక అభివృద్ధిలో రసాయన శాస్త్రం పనితీరు అనే అంశంపై ఉపన్యాసించారు. పారిశ్రామికంగా పురోభివృద్ధి సాధించుటకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఔషధ తయారీలో, వ్యవసాయ రంగంలో, రసాయనిక ఎరువుల వాడకం రోజురోజుకు పెరిగిపోతుందని, మానవ సమాజానికి హాని చేయని విధంగా రసాయనక ఉత్పత్తులు ఉండాలన్నారు. అనంతరం విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సంజీవరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబద్ధత నిజాయితీ అంకితభావంగల టీచర్ ఆచార్య జ్యోతి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 30 (ప్రభాతవార్త :



నిబద్ధత, నిజాయతి, అంకితభావం గల టీచర్ ఆచార్య ఏటూరి జ్యోతి" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్, తెలుగు విభాగ ఇంచార్జ్ విభాగ అధిపతి ఆచార్య బి.సురేష్‌లాల్ అధ్యక్షతన, తెలుగు విభాగ సెమినార్‌హాల్‌లో ఏర్పాటు చేసిన"ఆచార్య ఏటూరి జ్యోతి గారి సంస్మరణ సభ" లో ముఖ్య అతిదిగా పాల్గొని, విద్యార్థులు, ఆచార్య జ్యోతి కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు, గొప్పవ్యక్తిత్వంగల వ్యక్తి ఆచార్యజ్యోతి అని ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య చింతకింది కాశీం తెలిపారు. అనంతరం జ్యోతి ఫోటోకు పూలమాలవేసి మౌనం పాటించారు. ఆచార్య టి.మనోహర్, డాక్టర్ చిర్రా రాజు, ఆచార్య కాత్యాయని, ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు, ఆచార్య వి.శ్రీదేవి, ఒప్పంద,అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్యజ్యోతి సేవలను, అకాడమిక్ వర్క్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జ్యోతి కుటుంబ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ దినంసందర్భంగా నివాళులు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 30 (ప్రభాతవార్త :

అమరవీరుల సంస్మరణ దినం" సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణం లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్ లాల్, ఆచార్య గాదె సమ్మయ్య, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ బి.నాగరాజు తో పాటు బోధన,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరై భారత స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళిగా ఉదయం 11.00 గంటలకు రెండు నిముషాలు మౌనం పాటించారు.






# కుష్టు వ్యాధి నిర్మూలన పై అవగాహన

*కాటారం, జనవరి 30,, ప్రభతవార్త*

కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని సబ్ సెంటర్స్ లలో మరియు అన్ని గ్రామాలలో నేడు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని కాటారం మండలం అన్ని గ్రామాలలో మరియు పాఠశాలలలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం చేపట్టారు. అంకుషాపూర్ గ్రామంలో యుపీఎస్ పాఠశాలలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎ మోనిక అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తింపు స్పర్శ లేని ఎర్రని లేదా రాగి లేదా గోధుమ రంగు గల మచ్చలు కాళ్లు చేతులలో తిమ్మిర్లు మరియు మొద్దు బారిన మచ్చలు బహుళ ఔషధ చికిత్స ఎండీ టీ చికిత్స తో పూర్తిగా నయము



అవుతుందన్నారు. నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో అంగవైకల్యం ఏర్పడుతుందన్నారు. కుష్టి వ్యాధి లక్షణాలు కనిపిస్తే ఆరోగ్య కార్యకర్తలను గాని, ఆశా కార్యకర్తలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించాలనీ, కుష్టు వ్యాధికి చికిత్స పూర్తిగా ఉచితంగా చేయబడుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం మోనిక, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, , తేజావత్ సమ్మయ్య, వెంకన్న, ఏఎన్ ఎం లు మనోరమ, కుమ్మరి రజిత, సుజాత, లక్ష్మి, అన్ని గ్రామాలలో గల ఆశా కార్యకర్తలు , అన్ని గ్రామాల ఉపాధ్యాయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పిఠాధిపతికి ఆహ్వానం

*కాళేశ్వరం, జనవరి 30, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం లో పిబ్రవరి 7.8.9.తేదీలలో జరగబోయే మహా కుంభాభిషేకానికి దేవాదాయ శాఖ మరియు శృంగేరి పిఠాధిపతుల ఆదేశాల మేరకు అంద్రప్రదేశ్ లోని మఠంకు వెళ్లి శ్రీ తుని తపోవన పిఠాధిపతి శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామివారి ఆశీర్వాదం తీసుకుని మహా కుంభమేలకు రావాలని ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ రిజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ, యాదగిరి వేదపాఠశాల చైర్మన్ కుంభాభిషేకం మెంబర్ గోవింద హరి, కాళేశ్వరం ఆలయ ఈఓ మహేష్, ఉప ప్రధాన అర్చకులు పణికంటి పణింద్ర శర్మ,పాల్గొన్నారు.

## యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ ముఖ్య అతిధిగా సీఐ రామచంద్రరావు

*కాళేశ్వరం,జనవరి 30, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం (పూస్కుపల్లి )లో కాళేశ్వరం యూత్ ఆధ్వర్యంలో ఐపీల్ తరహాలో కాళేశ్వరం ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న టోర్నీ ప్రారంభ మ్యాచ్ కు ముఖ్య అతిధిగా మహాదేవపూర్ సీఐ రామచంద్ర రావు హాజరై క్రీడాకారులకు కరచలనం చేస్తూ వారిని ప్రోత్సహించారు యువత కోరగానే గ్రౌండ్ ఇచ్చి యువతను ప్రోత్సహం అందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కామిడి శ్రీనివాస రెడ్డి కి యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్సై తమాషారెడ్డి, మండల ఎస్సి అధ్యక్షులు లేతకరి రాజబాబు, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అంకుశపూర్ లో పౌర హక్కుల దినోత్సవం

*కాటారం, జనవరి 30, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాటారం మండలం అంకుశపురంలో గురువారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ..కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని సూచించారు. అలాగే ఎస్సై అభినవ్ మాట్లాడుతూ..కులాలు, మతాలు సర్వమత సమ్మేళనాన్ని సూచించడానికి అందరూ ఐక్యంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామపెద్దలు, పలువురు పాల్గొన్నారు.




## లక్ష డప్పులు వేల గొంతుకలు విజయవంతం చేయండి

### నంది అవార్డు గ్రహీత ప్రజా కవి మిట్టపల్లి సురేందర్

*టేకుమట్ల జనవరి 30 ప్రభాతవార్త*



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరిందని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరిగి తీరాల్సిందే అని ఫిబ్రవరి ఏడవ తేదీన హైదరాబాద్ మహానగరంలో లక్ష డప్పులు వేల గొంతుకలు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సినీ గేయ రచయిత నంది అవార్డు గ్రహీత, ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ ఉద్యమం మహోన్నతమైనదని, అట్టి ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రంలోని కవులు కళాకారులు, మేధావులు, విద్యావేత్తలు, ఆయా కుల సంఘాల పెద్దలు మద్దతుగా ఫిబ్రవరి ఏడవ తేదీన నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మాదిగ పల్లె నుండి డప్పు సంకనేసుకుని హైదరాబాదు మహానగరాన్ని చేరుకోవాలని నంది అవార్డు గ్రహీత, సినీ గే రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ యావత్ తెలంగాణ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి చిట్యాల మండల మాజీ అధ్యక్షులు బొజ్జపల్లి శంకరయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పాల శంకర్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు

*మరిపెడ,జనవరి30,ప్రభాతవార్త:*



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయ ఆవరణలో జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలను వాసవిక్లబ్ మండల అధ్యక్షుడు తల్లాడ చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి నాగేష్, కటకం కిషోర్, ఆర్యవైశ్యులు బోనగిరి సురేష్, తల్లాడ వెంకటరామారావు, గర్రేపల్లి వెంకన్న, గోవర్ధన్, శ్రీనివాస్, మధు, నర్సయ్య, వేణు, గణేష్, జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పనుల్లో అవినీతి బాగోతం

*మరిపెడ,జనవరి30,ప్రభాతవార్త:*



జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పనులపై గురువారం మరిపెడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 14వ విడత సామాజిక తనిఖీ తుది నివేదిక సమావేశం నిర్వహించారు. మండలంలోని ఏప్రిల్ 2023 నుండి మార్చి2024వరకు జరిగిన ఉపాధి హామి పథకం పనులపై మహబూబాబాద్ జిల్లా పిడి మధుసూదన్‌రాజు అధ్యక్షతన సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. సామాజిక తనిఖీ బృందం పంచాయతీల వారిగా తమ ఆడిట్ నివేదికలను చూపుతుండగా ఈజిఎస్‌లో జరిగిన అవినీతి బయట పడింది. ఈ సందర్భంగా పిడి మధుసూదన్‌రాజు మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పేద, బడుగు బలహీన వర్గాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అర్హులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. గత ఐదు రోజులుగా గ్రామాల్లో జరుగుతున్న సామాజిక తనిఖీల్లో బాధ్యులైన ఫీల్డ్ అసిస్టెంట్‌లు, గ్రామ కార్యదర్శుల వద్ద జరిగిన అక్రమాల డబ్బును రికవరి చేయాలని ఆదేశించారు. గడువులోగా చెల్లించని యెడల వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి మన్మోహన్, అంబరిష, ఆదాం, సీఆర్‌పిలు చెన్నకేశవులు, కొమరయ్య, ఏపిసి అంజిగౌడ్, ఎంపిడివో ధన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వాన్ని కోల్పోయి 420రోజులు అవుతుంది

### -బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేష్

*బయ్యారం,జనవరి30,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోల్పోయి 420రోజులు అవుతుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేష్ అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌ను ప్రతిరోజు గుర్తుచేసుకుంటున్నారన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని తాత గణేష్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటిలు అమలు కాలేదని మహాత్మగాంధీ ఆశయాలకు వారసులం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ వారి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. రైతులకు బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారని, వివిధ రకాల పంటలు పండించిన రైతులకు మద్ధతు ధర లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేసీఆర్ హయాంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించారని గుర్తుచేశారు. రైతుభరోసా రాక, రుణమాఫి కాక నిరాశకు గురైన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.

## రైల్వే డిఆర్ఎం ను కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కా వ్య

ప్రభాతవార్త సుబేదారి:

కాజీపేటలో నూతన బస్టాండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసిన ఎంపికాజీపేట ఆవరణలో నూతన బస్టాండ్ ఏర్పాటుకు అధికారులతో కలిసి ఇటీవల స్థల పరిశీలన చేసినట్లు తెలిపిన ఎంపీ డా.కడియం కావ్యాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలోని ఖాళీగా ఉన్న 1ఎకరం రైల్వే భూమిని గిళిళిగిది బస్టాండ్ నిర్మాణానికి కేటాయించాలని అభ్యర్థించిన ఎంపి సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ గారిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.హనుమకొండ జిల్లా: కాజీపేట ఆవరణలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. విస్తృతమైన రైల్వే కనెక్షన్‌లలో కీలకమైన జంక్షన్ కాజీపేట అన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రయాణికులు రైలు ప్రయాణాల తర్వాత వారి గ్రామాలకు చేరుకోవడానికి ళిగిది బస్సులపై ఆధారపడతారని, ఇక్కడ నూతన బస్టాండ్ ఏర్పాటు చేస్తే వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, విద్యార్థులు మరియు చిన్న తరహా పరిశ్రమల వారి రోజువారీ ప్రయాణానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేసారు. ఇటీవల తిదీళిలీ, జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు మరియు ళిగిది రీజనల్ మేనేజర్‌తో కలిసి కాజీపేట రైల్వేస్టేషన్ సమీపంలో ఖాళీగా ఉన్న రైల్వే భూమిని గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. కాజీపేటలో బస్ స్టేషన్ నిర్మాణానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కాజీపేట బస్టాండ్ నిర్మించాలని ప్రజలు కోరుతున్న గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు . కాజీపేట బస్టాండ్ నిర్మాణానికి కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న 1ఏకార రైల్వే భూమిని గిళిళిగిది కి కేటాయించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ గారు సానుకూలంగా స్పందిస్తూ రైల్వే బోర్డుకి ప్రతిపాదనలను పంపుతున్నామని తెలిపారు.



## ప్రమాదం జరిగినా పట్టింపులేదా

### రోడ్డుపైనే సంచరిస్తున్న ఆవులు

### ప్రమాదాల బారిన వాహనదారులు,

### ప్రజలుప్రధాన రహదారుల పై తిరుగుతున్న పశువులు

(పరకాల ప్రభాత వార్త )

ప్రధాన రహదారిలో దర్జాగా పశువులు సంచరిస్తుండడంతో వాటిని నియంత్రించేందుకు స్థానిక మున్సిపల్, ఆర్అండ్‌బి, ప్రజారోగ్య విభాగం అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. రోడ్లపై పశువులు సంచరిస్తున్న సంబంధిత యజమానులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం, వాటి నియంత్రణ వైపు అడుగులు వేయాల్సిన ఆయా శాఖల అధికారులు వ్యవరిస్తున్న తీరుపై పట్టణ ప్రజలతో పాటు, ప్రధాన ప్రధాన రహదారిపై రాకపోకలు సాగిస్తున్న పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు, బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రధాన రహదారిలో పశువులు సంచరించడమే కాక రహదారిపై ఉన్న వ్యర్థాలను చిందర వందర చేస్తున్నాయి. అంతేకాక పట్టణ ప్రధాన కూడళ్ల వద్ద అవి తిష్ట వేయడంతో పాదచారులు, వాహనచోదకులకు, ట్రాఫిక్‌ను నియంత్రించే పోలీస్ సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తూ, పలు సందర్భాల్లో ప్రమాదాల బారిన పడి ఆసుపత్రులు పాలవుతున్నారు. ఇంత జరుగుతున్నా వీటి యజమానులకు చీమకుట్టైన లేకపోవడం గమనార్హం. అయినా ప్రధాన రహదారిపై పశువుల సంచారాన్ని నియంత్రించేందుకు ఇప్పటి వరకు కార్యాచరణ చేపట్టకపోవడం అధికారుల పనితీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినప్పటికీ రోడ్లపై ఉన్న పశువుల సంచారంపై దృష్టి పెట్టకపోవడమేమిటని పట్టణ ప్రజలతో పాటు రోడ్లపై రాకపోకలు సాగించే పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు, భారీ వాహనదారులు సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్లపై పశువుల సంచారాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## ప్రభుత్వం అసమర్థత పాలన కళ్ళు తెరిపించండి.

### మహాత్మా గాంధీ విగ్రహానికి " బిఆర్ఎస్ " పార్టీ వినతి.

శాయంపేట, జనవరి 30, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాలన కాదా ?..అని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ప్రశ్నించారు.మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి డిక్లరేషన్ల పేరుతో 6 గ్యారంటీలను, 420 హామీలను ఏడాది లోపే అమలు చేస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక విద్యార్థులను, నిరుద్యోగులను, ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు,హామీలను అమలు చేయకుండా విస్మరించిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజల పక్షాన ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, పరకాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కోకన్వీనర్ పొడి శెట్టి గణేష్, పసుల ప్రవీణ్ కుమార్, కుతాటి రమేష్, దైనంపల్లి సుమన్,అరికెళ్ల వెంకట్ పాల్గొన్నారు.




## బీఆర్ఎస్‌లోకి చేరికలు

జనవరి 30, ప్రభాతవార్త బాలసముద్రం :

వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్, ఏనుమాముల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో గురువారం చేరారు. వారికి మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిగారు, నన్నపునేని నరేందర్ గారి సమక్షంలో చేరికల కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా బీజేపీ నుంచి పత్రి సుభాష్, రాపర్తి శ్రీనివాస్, కోరుట్ల శ్రీనివాస్, పస్త కుమార్, తోట శ్రీధర్, రమేష్, రంజిత్, వీరన్న బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లావుల కుమార్ యాదవ్, స్థానిక నాయకులు కేతిరి రాజశేఖర్, పత్రి రాజశేఖర్, పస్తం యాదగిరి, జోరిక రమేష్, నేరెళ్ల రాజు, వీర భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.






## 420 రోజులైంది, 420 హామీల అమలెప్పుడు

### మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

జనవరి 30, ప్రభాతవార్త బాలసముద్రం

:భారతదేశ జాతిపిత గాంధీజీ వర్ధంతి సందర్భంగా హనుమకొండ పెట్రోల్ పంపు వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి నెరవేర్చక 420 రోజులు అవుతున్న సందర్భంగా గాంధీజీ గారి విగ్రహానికి వినతిపత్రాన్నిఅందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చింది.. అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి అయ్యాయి మరి హామీలు ఎప్పుడు అమలు చేస్తారు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఏడాది పాలన కోతల పాలన..., ఎగవేతల పాలన.., ఎదురుచూపుల పాలన అవుతోంది రైతులు రైతుబంధు , రైతుబీమా కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. రైతు కూలీలు 12 వేలు ఎప్పుడిస్తారని ఎదురు చూస్తున్నారు. మహిళలు 2500 ఎప్పుడిస్తారని, వృద్ధులు పెంచిన 4000 పింఛన్ ఎప్పుడిస్తారని అడుగుతున్నారు. దివ్యాంగులు 6000 పింఛన్ ఎప్పుడిస్తారని ఎదురుచూస్తున్నారు, పెళ్లైన తెలంగాణ ఆడబిడ్డలు తులం బంగారం ఎప్పుడస్తుందని చూస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది. డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. బాండ్ పేపర్లు, అఫిడవిట్లు ఇచ్చి మరి ప్రజలను మోసగించారు.. గోబెల్ సిగ్గుపడేలా అబద్దాలను ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వంద రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదు, మోసపోయిన ప్రజల తరుపున పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణ మాఫీ చేశావు. మేము అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయం, లాక్ డౌన్, నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని మా కెసిఆర్ గారు 28,275 కోట్ల రుణమాఫీ చేసిండు. రైతు భరోసాకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు అని ఇప్పుడు రైతు భరోసా 12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26 కు ఇస్తామని ఇప్పుడు మళ్ళీ మార్చి 31 కి అంటున్నావు. రైతు బంధు 10 వేలు బిక్షం అన్న రేవంత్ రెడ్డి 420 రోజులు గడుస్తున్నా రైతు భరోసా ఇవ్వలేదు. రైతు బందు సంవత్సరానికి రెండు విడుతలుగా క్రమం తప్పకుండ ఎకరాకు 10 వేల చొప్పున మొత్తం 73,162 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లలో జమ చేసిన ఘనత మా కెసిఆర్ ప్రభుత్వానిది. మీ అబద్ధపు హామీలను నమ్మినా ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో రోజుకో రైతు చొప్పున 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు. గురుకులాల్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. మా కెసిఆర్ ప్రభుత్వంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తూ... చెనేతలకు ఉపాధి అందించేవారు. ఇప్పుడు ఆడపడుచులకు బతుకమ్మ చీరలు లేవు, చేనేతలకు ఉపాధి కూడా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో 30 మందికి పైగా చేనేతలు ఆత్మహత్యలు చేసుకున్నారు. గ్రామ సభలల్లో మీరు ఇచ్చిన హామీల గురించి మిమ్మల్ని ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారు. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసే వరకు ప్రజల తరపున పోరాడుతాం అని అన్నారు. ప్రభుత్వం ప్రతిపక్షాన్ని ఎంత



అణచివేయాలని చూసిన ప్రజల మద్దతు, కోర్టులను ఆశ్రయించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ.. కొట్లాడుతాం..

# ములుగు వార్త

## 420 హామీలు విస్మరించిన కాంగ్రెస్ పార్టీ

టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు

భూక్య జంపన్న నాయక్

**ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :** బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్గారి పిలుపుమేరకు, ములుగు జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు గారి ఆదేశానుసారం.. గోవిందరావుపేట మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు లకావత్ నరసింహ గారు మరియు గోవిందరావుపేట మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పాలనా 420 హామీలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్య క్రమానికి హాజరైన బి. ఆర్. ఎస్. ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న గారు మండల కమిటీ నాయకులతో కలిసి గాంధీ గారి చిత్రపటంతో అయ్యా గాంధీ గారు ప్రజలకు బుటకపు హామీలు ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి గారు వంద రోజులల్లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తా అని చెప్పి ఇప్పుడేమో పూటకో మాట గడియకో వేషాలు వేస్తున్న రేవంత్ రెడ్డి గారు ఎలాగూ ప్రజల గోడు పట్టించుకోవడం లేదు.కావున గాంధీ కుటుంబానికి సన్నిహితులు ఐనా మీరు రేవంత్ రెడ్డి గారికి మేల్కొలపే విధంగా చేసి ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చవిధంగా చెయ్యాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీ పుస్తకాన్ని మండల నాయకులతో కలిసి భూక్య జంపన్న గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ స్వరూప గారు, మాజీ ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు,మండల ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య గారు, మాజీ సర్పంచ్ భూక్యా దేవా గారు, హేమాద్రి గారు, ఎంపీటీసీ చందులాల్ గారు, రెడ్ల శ్రీనివాస్ గారు,ఉద్యమ నాయకులు ఊట్ల మోహన్ గారు, ఫక్రుద్దీన్ గారు, ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్ గారు, ఇంద్రా రెడ్డి గారు, తాటికొండ శ్రీనివాస్ గారు, శి. శ్రీనివాస్ రెడ్డి గారు, అజ్మీర బిక్కు గారు, మాలోత్ గాంధీ గారు, వెంకన్న గారు, రాజాలు గారు, సీనియర్ నాయకులు కొండి రమేష్ గారు, హనుమ గారు, వెంకన్న గారు, గట్టు ధర్మయ్య గారు, నిమ్మగడ్డ శ్యామల్ గారు, పూర్ణ చందర్ గారు, జన్ను సుధాకర్ గారు, కంపాటి కృష్ణ గారు, ఎండి బాబర్ గారు, పోరిక ఫణి కుమార్, వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ గారు, కన్నెబోయిన విక్రమ్ గారు, ఎండి యూసుఫ్ గారు తదితరులు పాల్గొన్నారు..

## గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన బాదం



**ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ మరియు ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాంద్ పాషా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్ కుమార్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు..

మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం..

ప్రభుత్వ పాఠశాలలో దుప్పట్లు, జంతికలు, ఆటబొమ్మలు,పంపిణీ..

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాతవార్త,** మారుమూల గిరిజన ఆవాస ప్రాంతాల్లో పేద పిల్లలకు సహాయం కొరకు గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు కదిలింది. మారుమూల పల్లెల్లో మగ్గు తున్న విద్యార్థుల బంగారు భవిష్యత్తుకి నడుం బిగించింది. ఈ క్రమంలో వాజేడు,వెంకటాపురం మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వీరభద్రవరం,పాత్రపురం,ఉప్పెడు,వీరాపురం, వి.ఆర్.కె పురం, వెంకటాపురం, మరికాల కొత్తూరు, మరికాల, రామకృష్ణా పురం గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి నిరు పేద విద్యార్థిని విద్యార్థులు 1000 మందికి వెంకటాపురం మండల పరిషత్ పాఠశాలలో దుప్పట్లు, జంతికలు, ఆటబొమ్మలు, తినుబండారాలు వెంకటా పురం సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి విద్యా



వంతులై ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఎంతటి విపత్కర పరిస్థితులు ఎదురైన చదువుని మానేయవద్దని అన్నారు. ప్రస్తుత చలికాలంలో నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని అన్నారు.మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సంస్థ చేస్తున్న కృషికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది మురళీధర్ రెడ్డి,సతీష్, పాఠశాల ఉపాధ్యాయురాలు జీవన జ్యోతి, గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముగ్రం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన పాలెపు, గండ్రకోట

**ములుగు, జనవరి 30, ప్రభాత వార్త :** ములుగు జిల్లా సీనియర్ పాత్రికేయుడు,ఇంచార్జ్ బోయినపల్లి శ్రీధర్ కుటుంబాన్ని ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ను గురువారం పరామర్శించారు. గత రెండు రోజుల క్రితం శ్రీధర్ మాతృమూర్తి అనారోగ్యంతో చనిపోగా విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలకు శ్రీనివాస్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీధర్ కుటుంబ సభ్యులకు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, గండ్రకోట సుధీర్, గడ్డమీద భాస్కర్, కవ్వంపల్లి బాబు, గజ్జి నగేష్ తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేపు "లక్షల డప్పులు వేల గొంతులు" సన్నాహక సంఘీభావ సదస్సు.



*ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :*

ఈనెల 31 మంగళవారం ఉదయం 11గంటలకు హోటల్ రాయల్ ప్లాజా, డి ఎల్ ఆర్ గార్డెన్స్ ఎదురుగా ములుగు. మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్న గారి పిలుపుమేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరిగే "లక్షల డప్పులు వేల గొంతులు" సన్నాహక కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు వివిధ సంఘాల ప్రతినిధులతో గోల్కొండ బుచ్చన్న అధ్యక్షతన సంఘీభావ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ప్రజా, కుల, విద్యార్థి, విలేఖరి, ఉద్యోగ, కళా మరియు వివిధ సంఘాల ప్రతినిధులను సామాజిక న్యాయ పోరాట మద్దతుకై ఆహ్వానిస్తున్నాం. రాష్ట్ర కళా నాయకులు గోల్కొండ బుచ్చన్న, ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పేరాల బలరాం మాదిగ,ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు మరాటి రవి,రాగుల శంకర్ పటేల్, పత్తిపల్లి రాజేందర్ పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు

గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన వాసవి క్లబ్

**ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, కొండ కృష్ణమూర్తి ల ఆధ్వర్యంలో వాసవి క్లబ్ గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను జరుపు కున్నారు. మొదట గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి వాసవి క్లబ్ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన విదేశీయులు

**ములుగు, జనవరి 30, ప్రభాత వార్త :** మండలంలోని పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయం ను గురు వారం ఇంగ్లండ్ దేశానికి చెందిన నిక్, లియా దంపతులు లండన్ కు చెందిన రిసెర్చ్ స్కాలర్ రాస్ మెల్విన్ లు వేరు వేరుగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు వారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఆలయ విశిష్టతను



టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించగా ఆసక్తి గా విన్నారు. లియా నిక్ దంపతులు ఇండియా లో 120 రోజుల పాటు బైక్ పై పర్యటిస్తున్నామని, ఇప్పటికే 90 రోజులు పూర్తిచేసుకున్నమని ఈ పర్యటనలో తాము చూసిన బ్యూటిఫుల్ ప్లేస్ లో రామప్ప ఒకటని ఇది చిన్న కట్టడమైనా అద్భుతంగా ఉందని కొనియాడారు. రిసెర్చ్ స్కాలర్ రాస్ మెల్విన్ మాట్లాడుతూ ఇండియా అన్నా ఇక్కడి వారసత్వ కట్టడాలన్న, ఇష్టమని అందుకే ఇక్కడి కట్టడాలపై రిసెర్చ్ చేయడానికి వచ్చానన్నారు, తన వెంట అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్ ఉన్నారు అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు.

## విద్యార్థులు న్యాయవిజ్ఞానంను పెంపొందించుకోవాలి

మేకల మహేందర్, బానోత్ స్వామి దాస్

**ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :** ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్. పి. హెచ్. ఎస్. బాలురు ) లో చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం లో బాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ, మోటార్ వెహికల్ చట్టం గురించి,విద్యాహక్కు చట్టం గురించి ,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకార్మికుల చట్టాల గురించి మరియు ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, ప్రధానో పాధ్యాయులు కే. రాజేందర్, పి. మల్లయ్య, ఎండీ. జాఫర్ అలీ, కే. మదన్ మోహన్,ఎండీ. హమీద్, సతీష్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## లక్ష్మీదేవి పేట పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించిన వాసవి క్లబ్

*ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :*



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట ఉన్నత పాఠశాల ఆవరణలో క్లబ్ అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో సభ్యులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉన్న చెత్తను తొలగించి ఆవరణను చీపుర్లతో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పర్యవేక్షణ కమిటీ చైర్మన్ కాకోతుల యాదగిరి, వాసవి క్లబ్ సభ్యులు రమేష్, కొమురవెల్లి కోటి, కేదారి, చంద్రశేఖరం తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ అభివృద్ధి ఖచ్చితంగ జరుగును

**ప్రజలు వ్యాదులు సోకకుండా వైద్యం**
**దొడ్లకు ప్రత్యేక పనులు కేటాయించాం**
**కొండపర్తిని గవర్నర్ దత్తతలో అభివృద్ధి**
**ములుగు కలెక్టర్ దివాకర్ టిఎస్**



**తాడ్వాయి ప్రభాతవార్త(30జనవరి)** గిరిజన గ్రామాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తాం. సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాకలెక్టర్ అన్నారు. మేడారాన్ని సందర్సి దేవతలను దర్సించుకున్నారు. దట్టమైన అటవీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతాలలో గల ఐలాపూర్, కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి ఆయా గ్రామాల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండాయి గ్రామంలో సమ్మక్క సారక్క వనదేవతలను కలెక్టర్ దర్శించుకున్నారు. అమ్మవార్ల పూజారి కాక వెంకటేశ్వర్లు గిరిజన సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడానికి వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా లోతట్టగ్రాలకు ప్రత్రేక అంబులేన్స్!! ఖి ప్రత్యేక అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. సత్వర వైద్య సేవలను అందించడానికి స్థానికంగా ఉండే వారితో విధులను నిర్వహిస్తామని, గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అన్ని సమస్యలు ఒకేసారి పరిష్కరించడానికి సాధ్యపడదని అన్నారు. ఏజెన్సీ గ్రామాలలో రోడ్ల సమస్యను పరిష్కరించడానికి కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తామని, ఈ నెల 12 నుండి కొండాయి గ్రామంలో జరిగే మినీ మేడారం జాతర సందర్భంగా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని వివరించారు. గ్రామాలలోని సమస్యలను ప్రజలు సమిష్టిగా పెట్టించుకుని ఆయా సమస్యల పరిష్కారం కోసం కలసికట్టుగా ఉండాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యలను పరిష్కరించడం కోసమే గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని వివరించారు.

**పాఠశాల విద్యను పటిష్టం చేస్తాం!!**

ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను మధ్యాహ్నం భోజనం అందిస్తున్న దానిపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వారి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు.

**కొండపర్తిగవర్నర్ దత్తతలో అభివృద్ధి!!**

అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తిని సందర్శించారు. సంబంధిత అధికారులకు సూచనలు చూపించారు. ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 5 కొట్లతో చేపట్టిన భవనాలు పూర్యియినాయి ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉన్నాయి. ఇండ్లనిర్మాణం, రోడ్డు నిర్మాణానికి ఫిబ్రవరి 5న శంఖుస్తాపన ఉంది. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ఆయా శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ అనుసరించిన మార్గం భావితరాలకి ఆదర్శనీయం

**బ్రిటిషర్ల నుండి దేశానికి స్వతంత్రం తెచ్చిన మహోన్నత వ్యక్తి.**
**సత్యాగ్రహాన్ని ఆయుధంగా మలిచి భారతదేశానికి స్వాతత్ర్యం అందించిన జాతిపిత**
**చల్వాయిలో ఘనంగా మహాత్మాగాంధీ 77 వ వర్ధంతి వేడుకలు**
**నివాళులు అర్పించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్**



*గోవిందరావుపేట ప్రభాతవార్త*

గాంధీజీ అనుసరించిన మార్గం బావి తరాలకి ఆదర్శనీయమని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడేకుల అశోక్ అన్నారు. గురువారం నాడు మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ 77 వ వర్ధంతి ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా అశోక్ మాట్లాడుతూ, రెండు వందల ఏండ్లకు పైబడి భారత దేశాన్ని వర్తకం పేరుతో వచ్చి దేశాన్ని పాలించిన బ్రిటిషర్ల పాలన నుండి భారత దేశానికి విముక్తి ప్రసాదించిన మహోన్నతుడు మహాత్మా గాంధీజీ ని, సత్యం, అహింస, శాంతి అతను నమ్మే సిద్ధాంతాలు అని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహాలని ఆయుధాలుగా మలుచుకుని తెల్ల దొరలను భారత దేశానికి స్వాతంత్ర్యము సిద్ధించింది, మహాత్ముడి వల్లనే అని అన్నారు. ప్రజలు వారిని జాతిపితగా గౌరవించుకుంటారని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉద్యమం భారతదేశాన్ని విముక్తం చేయాలనే పోరాటం చాలా సంవత్సరాలుగా సాగుతోంది, కానీ గాంధీ ఆ పోరాటానికి దిశానిర్దేశం చేసి దేశం మొత్తాన్ని ఏకతాటిపైకి తెచ్చారు. అతను వలసవాద వ్యతిరేక, అహింసా స్వాతంత్ర్య సమరయోధుడు, అతను ఎటువంటి ఆయుధాన్ని తీసుకోకుండా దేశాన్ని స్వాతంత్రం వైపు నడిపించాడు అని అన్నారు. జాతీయవాద ఉద్యమాన్ని ప్రేరేపించిన విలువలు భారత ప్రజాస్వామ్యానికి పునాదిగా మారాయని, రాజ్యాంగ ప్రవేశికలో మన రాజ్యాంగా నికి మార్గదర్శక సూత్రాలుగా పరిగణించబడే లక్ష్యాలు మరియు విలువలు ఉన్నాయి. భారతదేశం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశమని చెబుతోందని అన్నారు. మహాత్మా గాంధీజీ ని 1948 జనవరి 30 న బిర్లా హౌస్ వద్ద నాథురాం గాడ్సే అందరూ చూస్తుండగా కాల్పులు జరిపాడు. హే రామ్ అంటూ ప్రాణాలు విడిచాడు అని, నేడు ఆ మహాత్ముడి 77 వ వర్ధంతి సందర్భముగా వారికి ఘన నివాళి అర్పిస్తున్నాను అని అన్నారు. నేడు గాంధీజీ వర్ధంతిని దేశం మొత్తం షహిద్ దివాస్ గా జరుపుకుంటుంది అని అన్నారు. గాంధీజీ చేసిన పోరాటం ప్రపంచం మొత్తం ఆకర్షించింది అని, జాతి ఐక్యతను, సమగ్రతను కాపాడేందుకు గాంధీజీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమైంది అని అన్నారు. ఆ మహనీయుడి ఆదేశాలను కోన సాగించడమే లక్ష్యంగా భావితరాలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో ప్రాథమిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పన్నాల ఎల్లారెడ్డి, కనితల నాగేందర్, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# సత్యాగ్రహ అహింసా మార్గాలే గాంధీ ఆయుధాలు.

*ప్రభాత వార్త ఏటూరు నాగారం:*

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని పురస్క రించుకొని "అమరుల దినోత్స వాన్ని" నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ బి రేణుక గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి ఘణ నివాలులు అర్పించారు అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లా డుతూ గాంధీ మహాత్ముడు సత్యాగ్రహం, అహింసా మార్గాలను అనుసరించి భారత స్వతంత్ర ఉద్యమాన్ని సాధించారని గుర్తు చేశారు అనంతరం చరిత్ర విభాగాధిపతి వెంకటయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన శాంతి అహింసా మార్గములను యువత అలవర్చుకుంటే ప్రపంచ శాంతి సాధించ వచ్చు అని, అలాగే ఆయన జన్మదినాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ అహింసా దినోత్స వం గా జరుపు కుంటుందని పేర్కొన్నారు. స్వతంత్ర సాధనలో ఆయన అనుసరించిన మార్గము బ్రిటిష్ వారిని విసిగించి వారికి వారే స్వతంత్రం ఇచ్చి పోయేలా చేసిందని తెలిపారు. కార్యక్రమంలో . నవీన్, జ్యోతి, ఫాతిమా, సంపత్, మున్ని, జీవ వేణి, భాస్కర్, శేఖర్, సుమలత, భావన తదితర అధ్యా పకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



## ఏటూర్‌నాగారం వార్త

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ బిఆర్ఎస్ వినతి పత్రం

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం:*



కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకుఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్ నందు గల గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులుప్రజలకు 6 గ్యారెంటీలు. 420 హామీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వంద రోజులలో పూర్తి చేస్తామని చెప్పి 420 రోజులైనా అమలు చెయ్యలేదుఅని విమర్శించారు ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులకు గాంధీజీ సద్బుద్ధి ప్రసాదించి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి తాడూరి రఘు.సప్పిడి రాంనర్స య్యా. దన్నపునేని కిరణ్ .లొటపెటల రాజేష్. గండేపేల్లి నర్స య్యా. జాడి బోజారావు. మెరుగు వెంకటేశ్వర్లు. చిప్ప నాగరాజు. పర్వతాల ఎల్లయ్యా.పర్వతాల కుమారస్వామి.కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు.తుక్కం శ్రీనివాస్.చిరుత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి హామీలు అమలు చేయాలని వినతి పత్రం

**నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న**



**గోవిందరావుపేట ప్రభాత వార్త.** మండలంలో బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ములుగు జిల్లా బి ఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశానుసారం, మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు లకావత్ నరసింహా నాయక్ మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ నియోజకవర్గం నాయకులు భూక్య జంపన్న 420 హామీలు అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. జంపన్న మండల కమిటీ నాయకులతో కలిసి గాంధీ చిత్రపటంతో మాట్లాడుతూ అయ్యా గాంధీ ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి 100 రోజులలో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తానని చెప్పి ఇప్పుడేమో పూటకో మాట గడియకు చేష్టలు చేస్తున్న రేవంత్ రెడ్డి ఎలాగో ప్రజల గోడు పట్టించుకోవడం లేదు. కావున గాంధీ కుటుంబానికి సన్నిహితులు అయినా మీరు రేవంత్ రెడ్డి కి మేల్కొల్పే విధంగా చేసి ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చే విధంగా చేయాలని వినతి పత్రం గాంధీ విగ్రహానికి అందజేశామని ఆయన అన్నారు . అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీ పుస్తకాన్ని మండల నాయకులతో కలిసి భూక్య జంపన్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ స్వరూప, ఆలూరి శ్రీనివాసరావు, చుక్క గట్టయ్య, భూక్య దేవ, హేమాద్రి, చందూలాల్, మరియు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రమాదబీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -ప్రమాద బీమా చెక్కు పంపిణి

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రతి ఒక్క ఖాతాదారుడు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట పోస్టు ఆఫీసు సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సుచెందర్ అన్నారు. గురువారం నర్సంపేట పోస్టు ఆఫీసు కార్యాలయంలో పోస్టర్ ప్రమాద బీమాలకు సంబంధించిన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా చెన్నారావుపేట మండలానికి చెందిన నలమాస వెంకటేశ్వర్లు, 520లతో 10లక్షల పోస్టర్ ప్రమాదబీమాను తీసుకోవడం జరిగింది.



ప్రమాదవశాత్తు ఇటీవల జరిగిన యాక్సిడెంట్లో వెంకటేశ్వర్లు గాయాలపాలై 90 శాతం పక్షపాతానికి గురికావడం వలన అతనికి 9లక్షల ప్రమాద బీమాను వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఐపి సుచేందర్, ఐపిపిబీ మేనేజర్ సంపత్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీసులో ఐపిపిబి బ్యాంకు ద్వారా వివిధ రకాల ప్రమాద బీమాలు 10లక్షలు, 15లక్షలు) ఉన్నాయని పోస్టల్ ప్రమాద బీమాలను సద్వినియోగం చేసుకోవడం వలన అనుకోని ప్రమాదాలు ఏమైనా జరిగినప్పుడు కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఉపయోగపడుతుందని తక్కువ ప్రీమియంతో ఎక్కువ బెనిఫిట్ ఉంది అని తెలిపారు. 10లక్షల బీమా ప్రీమియం 520, 15లక్షల ప్రీమియం 799 వివిధ రకాల కమపెనీలు తక్కువ ప్రీమియంతో ప్రమాద బీమాని అందిస్తున్నాయని ఈ ప్రమపాద బీమా సౌకర్యాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ పోస్ట్ మాస్టర్ సురేష్, ఐపీపీబీ స్టాఫ్ సునీత, దివ్య, పోస్టల్ అసిస్టెంట్ రాజన్, కోటేశ్వర్, వీరభద్రం, అశోక్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, జనవరి 30, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం అయ్యారని నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో గురువారం మహాత్మగాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన పాలకులు పూర్తిగా చేయలేదన్నారు. ఆరు గ్యారంటీలు 420 అమలు చేయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. వంద రోజులలో పూర్తి చేస్తామని చెప్పిన పాలకులు 420 రోజులైనా అమలు చేయలేదన్నారు. ఇచ్చిన హామీలను పాలకులు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు మేరుగు రాంబాబు, బొమ్మగాని వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, ప్రశాంత్, గుండెకారి రవీందర్, కూస రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో…

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్క హామి సరిగ్గా అమలు చేయకపోవడంపై నిరసన తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌తో పాటు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిని ఏ ఒక్కటి అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా మహాత్మగాంధీ ప్రభుత్వం ముందుకు సాగాలని మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అమరవీరుల దినోత్సవం

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విభాగాల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అధ్యక్షతన అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగం విలువ వెలకట్టలేనిదని వారి త్యాగాల నుండి స్ఫూర్తి పొంది ముందుకు సాగాలని




మహాత్మగాంధీ జీవిత సారాంశం చదివి ఉన్నత విలువలను నేర్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సమావేశం రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సమావేశం రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు భద్రత నియమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమావేశంలో భాగంగా రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు వాటి నివారణకు తీసుకోవాలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జిల్లా కన్వీనర్ డా.రాంబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.సంధ్యా, ఎన్‌సిసి కేర్ టేకర్ డా.రాజీరు, వైస్ ప్రిన్సిపాల్ డా.బైరి సత్యనారాయణ, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.కందాల సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరి డా.సోమయ్య, ఎస్ కమలాకర్, రహీమొద్దీన్, డా.భద్రు, ఆర్.రుద్రాణి, డా.బి.గాయత్రి, రజిత, డా.పూర్ణచందర్, వీరన్న, రమేష్, గోర్లి, మాధవి, భార్గవి, లక్ష్మి, నిజాం, శ్రీనివాస్, రాకేష్, దేవేందర్, ఏవో అనిత, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణి చేసిన దాత

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

తమ పిల్లల పుట్టిన రోజున ఒక మంచి కార్యక్రమం చేయాలని నిశ్చయించుకొని నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన గొలనకొండ వేణు, చైతన్య అనే దంపతులు, ఎక్కడో ఆ కార్యక్రమం చేయడం ఎందుకని తమ గ్రామానికి నిత్యం సేవ చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి యేటా దుస్తులు, పట్టుచీరలు, అందజేసి సన్మానం చేశారు. శుక్రవారం తమ కుమారుడు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా గ్రామానికి చెందిన రామలింగేశ్వర హనుమాన్ ఆలయంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి గ్రా పంచాయతీ సిబ్బందిలో ఒకరైన చిర్ర కళమ్మకు పట్టు చీర అందజేసి, మిగత సిబ్బందిని శాలువాతో సన్మానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. వేణు, చైతన్య, దంపతులకు ముగ్గురు పిల్లల పుట్టినరోజుకు ప్రతి యేటా ముగ్గురు గ్రామ పంచాయతీ సిబ్బందికి నిరంతరం పట్టు చీరలు, దుస్తులు పంపిణి చేయబోతున్నట్లు వారు అరుదుగా ప్రకటించారు. గ్రామపంచాయతీలో మొత్తం 9మంది సిబ్బందిలో నలుగురు మహిళలు, ఐదుగురు పురుషులు ఉన్నారు. వారందరికి నిరంతరం ప్రతి యేటా దుస్తులు పంపిణి చేస్తామన్నారు. ఈ పుట్టిన రోజు వేడుకలో గురిజాల గ్రామ పంచాయతీ సిబ్బంది కడగండ్ల నర్సయ్య(చిన్ని), కుమ్మరికుంట్ల సదానందం, పామునూరి రవి, ఆముదాల రాంబాబు(రాము), దౌడు పద్మ, చిర్ర కళమ్మ, పాఖాల రేణుక, చిన్నపెల్లి లత, తుప్పతుర్తి గణేష్‌లు పాల్గొన్నారు.



## నూతన సిఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, జనవరి 30, ప్రభాతవార్త

నెక్కొండకు నూతనంగా బదిలీపై వచ్చిన సీఐ శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి నెక్కొండ మార్కెట్



కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, కేవి. సుబ్బారెడ్డి, చల్లా పాపిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, రామారపు రాము, పొట్టపల్లి వీరస్వామి, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, బత్తుల సుబ్బారెడ్డి, మువ్వ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

నల్లబెల్లి, జనవరి 30, ప్రభాతవార్త

విధులు సక్రమంగా నిర్వహించకుండా సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని రేలకుంట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా సాయంత్రం మూడు గంటల 50 నిమిషాలకే పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ఇంటికి పంపించి వెళ్లిపోవడం బాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఏబీఎస్ఎఫ్ బృందం సంబంధిత విద్యాశాఖ మండల అధికారికి స్కూల్ కాంప్లెక్ హెడ్మాస్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని అదేవిధంగా ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకు వెళ్దామని వెళ్లినప్పటికి ఆ అధికారి స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యా ఉన్నతాధికారులు ఈ సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ పాటశాలలను బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించాలని ఆయన కోరారు.

## స్వాతంత్ర సమరయోధులను స్మరిద్దాం

### -తహసీల్దార్ ముప్ప కృష్ణ

నల్లబెల్లి, జనవరి 30, ప్రభాతవార్త

భారతదేశ స్వాతంత్రం కొరకు పోరాడి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమించిన మహనీయులను అనునిత్యం స్మరించుకోవాలని నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో భారత స్వాతంత్ర సమర అమరవీరుల సంస్మరణ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. నేటి యువత దేశభక్తితో స్వతంత్ర సమరంలోని అసువులు బాసిన అమరులను నిత్యం స్మరించుకొని వారి అడుగుజాడల్లో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎల్కతుర్తిలో మూల మలుపుల దగ్గర నిత్యం ప్రమాదాలు...

## ఏచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడంలో రోడ్డు భద్రత అధికారులు..విఫలం

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో నేషనల్ హైవే రోడ్డులో నిత్యం ప్రమాదాలకు గురవుతున్న విషయాలపై చర్చించుకుని డే తప్ప మార్గాలను వెతికే అధికారులు నాయకులు లేరు వివరాలకు వెళితే మండల కేంద్రంలో నేషనల్ హైవే రోడ్ లో 10 మీటర్ల దూరంలో ఉన్న పోలీస్ స్టేషన్ రోడ్డుకు అనుకొని ఉన్న టువంటీ వాహనాలు నిత్యం రద్దీగా ఉండ్డి రైతులు నిత్యం వ్యవసాయ పనులకు కూరగాయలకు ఇతర స్వంత పనుల కోసం ఉదయం 4ఖిలేదా5 గంటలకునిధుర నుండి ప్రజలు లేస్తూ వెళ్తున్నక్రమములో వాహనాలు వస్తూ తాకించ డము ప్రజలు మృతి చెందడం వాహనాలు కనిపించకుండా పోవడం నిత్యం ఇదే జరుగుతున్న సంఘటన రోడ్డు పక్కన స్పీడ్ బ్రేకర్ల దగ్గర వారానికి ఒకసారి ఏదో ఒక రకంగా ప్రమాదాల కు గురికాక తప్పడం లేదు.ప్రమాదాలకు గురై అవుతున్నరు ఈ ప్రమాదాలు. పోలీస్ స్టేషన్ కు పది మీటర్లు దూరం మాత్రమే ఈ ప్రమాదాలకు గురవుతున్న విషయాలపై మార్గాలను వెతికే అధికారులు కరువయ్యారు ఒకే దగ్గర భార్యాభర్తలు మృతి చెందడం తో పాటు 10 ల సంఖ్యలో మృత్యు వాత పడి వాహనాలు కనిపించకుండా పోవడం చర్చ అంశంగా మారింది. వారం తిరుగక ముందే దామెర గ్రామానికి చెందిన ఫోలు రవి రోడ్డు యాక్సిడెంట్లో ఈ రహదారులన్నీ మృతి చెందడం గమనర్వం హైవే రోడ్ లో సిసి కెమెరాలు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు ఆరోపిస్తున్నారు మండల కేంద్రంలో వారానికి ఒకసారి రోడ్డు ప్రమాదాలకు గురవుతూ వార్తాపత్రికల్లో చదువుతున్న విషయాలపై చర్చించుకోవచ్చు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం దారుణమైంది గత 15 సంవత్సరాలు కింద అదే ధర్మం లో భాగమతి చెందడం బాధాకరం అదే స్థలంలో ఎనిమిది నుంచి పదిమంది మృతి చెందడం భాదాకరం ఇదే రోడ్డులో టర్మెంట్ ఆర్టీసీ డ్రైవర్ రోడ్డు దాటుతున్న క్రమంలో లారీ వచ్చి తాకడం మృతి ఇలాంటి సంఘటనలు కోపంలో ఆఫ్ కిలోమీటర్ దూరంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ముగ్గురు లారీ ఢీకొని మృతి చెందడం బాధ ఇదే క్రమంలో బుధవారం రోజున బైక్ పై వెళ్తున్న కూతురు తండ్రి పడడం తండ్రి మృతి చెందడం బాధకరం చిన్న చిన్న స్కిడ్ అవ్వడం వాడడం మృతి చెందడం ఇలాంటి సంఘటనలు పోలీస్ స్టేషన్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ఏదో ఒక సారి ప్రమాదాల గురవుతూ ప్రజలు వచ్చేందుతున్నారు రోడ్డు అధికారులు పర్యవేక్షణ చేసి రోడ్డు భద్రత ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు అధికారులకు రోడ్డు భద్రతాధికా రులకు ఉందని ప్రజలు తెలియజేస్తున్నాను..



## మహాత్మ గాంధీకి మారుపేరు అహింసా శాంతియుత ధర్మం.

### అధ్యక్షులు .ఇంద్రసేనారెడ్డి

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు



అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా ఛేదించవచ్చని నిరూపించి వలసవాదుల చెరనుండి భారత దేశ పౌరసత్వాన్ని కాపాడి దేశ ప్రజలకు విముక్తి కల్పించారని వారు ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన జాతిపిత మహాత్మా గాంధీ అని అహింసా, ధర్మం, శాంతియుత పోరాటం ద్వారా హక్కులను సాధించుకోవచ్చనే గొప్ప సందేశాన్ని జాతికి అందించిన మహనీయుడు మహాత్మా గాంధీని ఈ సంధర్బంగా అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు కుస్తీలో తొలి బంగారం పతకం

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

కరీంనగర్ జిల్లా కేంద్రం జరువుతున్న రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో కానిస్టేబుల్ నవీన్ రెజ్లింగ్ క్రీడలో 97 కిలోల ఫ్రీ స్టైల్ విభాగంలో హైదరాబాద్ కమిషనరేట్ కు చెందిన క్రీడాకారుడు పై విజయం సాధించి నవీన్ వరంగల్ పోలీస్ కమిషనర్ కు తొలి బంగారు పతకాన్ని సాధించి పెట్టాడు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో పాటు జట్టు మేనేజర్ నాగయ్య నవీన్ కు అభినందనలు తెలియజేశారు.



## నిబంధనలు పాటిస్తేనే అనుమతుల మంజూరు

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ

### లే అవుట్, బిల్డింగ్ నిర్మాణ అనుమతుల జారీ కోసం క్షేత్ర స్థాయి పరిశీలనలు....

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

భవన నిర్మాణ దారులు నిర్దేశిత నిబంధనలు పాటిస్తేనే అనుమతుల మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు.గురువారం గ్రేటర్ వరంగల్ నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో లే అవుట్ ల ఏర్పాటు బిల్డింగ్ నిర్మాణ అనుమతులకై పలువురు దరఖాస్తు చేసుకున్న నేపథ్యం లో వాటికి అనుమతుల మంజూరు కోసం కమిషనర్ గురువారం క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భం గా



లే ఔట్ అనుమతుల జారీ కోసం అమ్మవారి పేట మడికొండ ప్రాంతాల్లో భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం వడ్డే పల్లి ప్రాంతం లో కమిషనర్ పర్యటించి కొలతలు వేసి సమాచారాన్ని ధృవీకరించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధి లో నిర్మాణాలు చేపట్టే వారు ఖచ్చితం గా చట్టం లో పేర్కొన్న నిబంధనలు పాటిస్తనే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఎర్షాద్ , రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1లోగా గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

జనగామ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త :

2025-26 విద్యాసంవత్సరానికి గాను ప్రభుత్వ గురుకులాల్లో చేరే విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 1వ తేదీ చివరి గడువుగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు.ఫిబ్రవరి 23వ తేదీన కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తున్నందున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ గురుకులాలలో చేరెందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుతో పాటు కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము, ఆధార్కార్డు, బర్త్సర్టిఫికెట్, ఒక ఫోటోతో దరఖాస్తుతో జతపరచాలన్నారు.జనరల్ గురుకులాల్లో ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులు 5వ తరగతి ప్రవేశాలకు ఎస్సీ,ఎస్టీ గురుకులాల్లో ఆరు నుండి తొమ్మిదవ తరగతిలో ఖాళీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. దరఖాస్తును ద్వారా ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలన్నారు.

వరంగల్ వార్త

## మహాత్మా గాంధీ 77వ వర్ధంతి

### గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి

### నివాళులర్పించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

జనవరి 30, ప్రభాతవార్త

వరంగల్ కలెక్టరేట్ :గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మహాత్మా గాంధీ 77వ



వర్ధంతి, అమర వీరుల స్మారక దినోత్సవం సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటంలో తమ ప్రాణాలను అర్పించిన అమర




వీరుల జ్ఞాపకార్థం రెండు నిముషా లమోనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీకి నివాళులు అర్పించిన వరంగల్ పోలీస్ కమిషనర్

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్లో సిపి క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపి అంబర్ కిషోర్ ఝూ ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. పోలీస్ అధికారులు సిబ్బంది పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝు మాట్లాడుతూ మనమందరం జాతిపిత మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడవాలని, వారి స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఆర్.ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కుష్టువ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, జనవరి 30 (ప్రభాతవార్త) :*

లెప్రసీని సమూలంగా రూపు మాపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు.గురువారం జిల్లాకేంద్రంలోని ధర్మకంచలోని జడ్పీ హైస్కూల్లో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకుని ముందుగా మౌనంపాటించి, కుష్టువ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గతంలో కుష్టువ్యాధి ప్రతి వెయ్యిమందిలో పదిమందికి ఉండేదని, నేడు ఆ పరిస్థితి లేదని అవగాహన పెరిగిందన్నారు. అయినప్పటికీ ఐదు శాతంగా ఉన్న లెప్రసీని సమూలంగా రూపుమాపేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు.విద్యార్థులు అందరూ దీనిపై అవగాహన పెంచుకోవాలని, అనారోగ్యంతో ఉన్నవారు ఆరోగ్యకేంద్రాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతివిద్యార్థి కూడా వ్యాధిపట్ల అవగాహన మరింత పెంచుకోవాలని వ్యాధినివారణ మార్గాలు తెలుసుకోవాలని చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం 36మంది కుష్టువ్యాధి రోగులకు చికిత్స అందించడం జరుగుతుందన్నారు.దీనిని సున్నాశాతంగా తీసుకురావాలని వైద్యాధికారులకు సూచించారు. జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ఈనెల 30వతేదీ నుండి ఫిబ్రవరి 13వ తారీఖు వరకు గ్రామ గ్రామాన విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కుష్టువ్యాధిపై అవగాహనతో పాటు రోగులను గుర్తించే కార్యక్రమం కూడా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ భాస్కర్, డాక్టర్ రవీందర్ గౌడ్, పరుశురాం, దేవిక, వనజ, డాక్టర్స్, ఏ.ఎన్.ఎమ్స్, ఆశలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**- విద్యార్థులకు భోజనం నాణ్యత, శుచికరంగా చేయాలి..:**

విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతతోపాటు శుచిరుచికరంగా తయారుచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా సూచించారు. ధర్మకంచలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజన్ వసతులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ నేపథ్యంలో వంట చేసే విధానాన్ని పరిశీలించి, మెనూలో ఏం ఉంది?ఏం వంట చేశారు? మెనూలో గుడ్లు ఏరోజు పెడుతున్నారు? మధ్యాహ్న భోజనం ఎన్ని గంటలకు వడ్డిస్తారు? వంటి తదితర వివరాలపై ఆరా తీశారు.వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, వంటలను నాణ్యతతో శుచిరుచికరంగా తయారు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, భాస్కర్, వైద్యులు స్వర్ణ కుమారి, శ్యామ్ కుమార్, హెడ్ మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న బంగారం.. గంటలోపే అప్పగింత

### - సీఐ పి.దామోదర్‌రెడ్డి

*జనగామ టౌన్, జనవరి 30 (ప్రభాతవార్త) :*

ఓ బాధితురాలు ప్రయాణంలో భాగంగా మరిచిపోయిన నాలుగు తులాలు బంగారం ఉన్న బ్యాగ్‌ను మరిచిపోయి పోలీసులను ఆశ్రయించడంతో క్షణాల్లో స్పందించి గంటలోపే తిరిగి బాధితురాలుకు అప్పగించినట్లు జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి తెలిపారు. సంఘటనకు సంబంధించిన సీఐ దామోదర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... బొడ్డుదివ్య రాజశేఖర్ ఇద్దరు



దంపతులు అంబర్‌పేట హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారని, కాగా, గురువారం జనగామలో జరిగే బర్త్‌డే ఫంక్షన్ ఉన్నందున ఉదయం సమయంలో ఉప్పల్ రింగ్‌రోడ్డులో ఓ ప్రైవేటు కారు (జైల్ వెహికల్)లో ఎక్కి ఉప్పల్ నుంచి జనగామకు చేరుకుని కారుదిగి వెళ్లిపోగా అందులో హ్యాండ్‌బ్యాగ్‌లో నాలుగు తులాల బంగారం వస్తువులు మరిచిపోయినట్లు తెలుసుకొని వెంటనే జనగామ పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన జనగామ పోలీసులు సీఐ దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ భరత్, క్రైమ్ సిబ్బంది బి.కరుణాకర్ వెంటనే తగిన విచారణ చేసి గంట సమయంలోనే బాధితురాలు బ్యాగ్‌ను ఎతికిపట్టి అందులో ఉన్నటువంటి బంగారు వస్తువులను బాధితురాలుకు సీఐ పి.దామోదర్‌రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈసందర్భంగా పోయిందన్న బంగారంను జనగామ పోలీసులు తక్షణమే స్పందించి తమకు అప్పగించినందున జనగామ పోలీసులకు బాధిత దంపతులు దివ్య రాజశేఖర్ ధన్యవాదాలు తెలియచేశారు.

## జనగామ సభకు వేలాదిగా తరలిరావాలి

*బచ్చన్నపేట, జనవరి 30 (ప్రభాతవార్త) :*


ఫిబ్రవరి 01న జనగామ సభకు జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రజలు వేలాదిగా తరలి రావాలని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉద్యమ సన్నాహక సమావేశానికి ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 01న జనగామకు మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని, ఎస్సి వర్గీకరణ అమలు కోసం నిర్వహించే వెయిగొంతులు లక్షలడప్పుల దండోరా సంస్కృతిక మహాప్రదర్శన విజయవంతంకోసం జనగామలో సన్నాహక సభ జరుగుతుందని, ఈ సభకు మాదిగలు, ఉప కులాల ప్రజలు, సామాజిక న్యాయాన్ని కోరుకునే సబ్బండ వర్గాలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఫిబ్రవరి 01న జనగామ సభకు జిల్లావ్యాప్తంగా ఉన్నప్రజలు వేలాదిగా తరలి రావాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎంఎస్పీ సీనియర్ నాయకులు అల్వాల నర్సింగ రావు మాదిగ,ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి పాకాల కుమార స్వామి,ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు ,బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు అల్వాల విజయ్ మాదిగ,అధికార ప్రతినిధి గండమల్ల ప్రదీప్ కుమార్,ఉపాధ్యక్షులు కర్రె ప్రశాంత్, భవాండ్లపల్లి తరుణ్ ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అల్వాల నిఖిల్ మాదిగ,ప్రధాన కార్యదర్శి గండమల్ల నాగరాజు,రాగిశెట్టి లక్ష్మణ్,భవాండ్లపల్లి పార్వారములు, కొల్లూరి సాయిలు,బవాండ్ల పల్లి తరుణ్ ,కర్రె విజయ్,గుడ్ల మల్లేష్,మాచర్ల విష్ణు కర్రె అజయ్ తదితరులు పాల్గొన్నారు



## మహాత్మాగాంధీ కాంగ్రెస్‌నాయకుల ఘననివాళులు

*బచ్చన్నపేట, జనవరి 30 (ప్రభాతవార్త) :*

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రంలోగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండలఅధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుదంగా అహింసా మార్గంలో పోరాడి, యావత్ భారతజాతికి స్వేచ్ఛ, స్వాతంత్రం అందించిన జాతిపిత మహాత్మా గాంధీయేనని ఆయన చూపిన మార్గంలో ప్రతిఒక్కరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి, కిసాన్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, యూత్‌కాంగ్రెస్ బచ్చన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు హరీష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, అముదాల మల్లారెడ్డి, బుచ్చిరాజు, రమేష్, హరికృష్ణ, బాలమని, జిల్లా సందీప్, బాలరాజు, మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.






జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం


## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు

*తరిగొప్పుల, జనవరి 30 (ప్రభాతవార్త) :*

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం తరిగొప్పుల మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక గాంధీ విగ్రహానికి 77వ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం పూలమాలలు వేసి ఘన



నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జీడిగం బిక్షపతి మాట్లాడుతూ సత్యం, అహింసలు ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనుబావుడని స్మరించుకుంటూ, ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బెజగం లక్ష్మీనారాయణ, జోన్ చైర్మన్ మా శెట్టి వేణుగోపాల్, జిల్లా వాసవిసేవా కోశాధికారి నాగబండి రామరాజేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు జీడిగం శ్రీనివాస్, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, జీడిగం కనకయ్య, బెజగంరాజేందర్, మాశెట్టి సందీప్, నరేంద్రుల జగ్గయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు కాలువను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

*రఘునాథపల్లి, జనవరి 30 (ప్రభాతవార్త) :*

ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో మండలంలోని కోడూరు గ్రామ చెరువును నింపేందుకై కోతులబాద నుండి కోడూరు గ్రామ చెరువుకు వచ్చే కాలువను గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి కలిసి గ్రామానికి చేరుకొని కాలువను పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చాగంటి అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారుపాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే



కడియం శ్రీహరి కోడూరు గ్రామానికి 10లక్షల సిసి రోడ్డు పనులు మంజూరు చేయడం జరిగిందని, అదేవిదంగా కోడూరు గ్రామం నుండి చీటూరు వెళ్లే రోడ్డు విషయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం జరిగిందన్నారు. నాలుగేళ్లలో కోడూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తోటకూర రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుముల వెంకటరెడ్డి, కొలిపాక మల్లేష్, జోగు గట్టయ్య, లక్ష్మారెడ్డి, లోనే శ్రవణ్, గొరిగ భాస్కర్, పూజారి మదన్మోహన్,కర్ణాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసిల్దార్‌గా ఎండి. మొహ్సిన్ ముజేతబా

*జనగామ, జనవరి 30 (ప్రభాతవార్త) :*

రఘునాథపల్లి తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఎండి.మొహ్సిన్ సేవలను గుర్తిస్తూ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ గురువారం ఉత్తమ తహసీల్దార్ అవార్డు బహూకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తన సేవలకు గుర్తింపుగా ఉత్తమ అవార్డు ప్రధానం చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలుపుతూ తన ఉద్యోగానికి మరింత న్యాయం చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ చేరువలో ఉంటానని అన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గుర్రం అజయ్

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కేంద్రంలో రెండు పిడిఎస్‌యుల విలీన సభలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నిక కాగా ఆ రాష్ట్ర కమిటీలో నర్సంపేటకు చెందిన గుర్రం అజయ్‌ని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై చూపిస్తున్న నిరంకుశత్వాన్ని



వ్యతిరేకిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న విప్లవ విద్యార్థి సంఘం పీడీఎస్‌యుగా చెప్పవచ్చు. గత మూడు సంవత్సరాలు విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా రేవంత్‌రెడ్డి తన స్వలాభాల కోసం తన అధికార వాంఛ కోసం ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని చేయకుండా రాష్ట్ర బడ్జెట్‌ను విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తూ ఇప్పటి వరకు విద్యారంగంపై సరైన మొత్తంలో బడ్జెట్లు ప్రవేశిక పెట్టకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ వ్యవస్థలకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ పాఠశాలలపై కళాశాలలపై దూర దృష్టి పెడుతూ ప్రభుత్వ వ్యవస్థను నాశనం చేస్తున్న పరిస్థితి మన కళ్ళ ముందు అవుపడుతుందని ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల పిడిఎస్‌యు పెద్ద ఎత్తున అధికార భవనాలను ముట్టడిస్తామని వారు పిలుపునిచ్చారు.

## కులగణన ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలి

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

రాష్ట్ర స్థానిక సంస్థలలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం 42శాతం రిజర్వేషన్లు కాకుండా, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన కుల గణన ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. గురువారం



పట్టణంలోని మేరు సంఘం భవన్‌లో శ్రీ శ్రీనివాస్, మేదరి అధ్యక్షతన జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ 1931లో బ్రిటీష్ ప్రభుత్వం చేసిన కులగణన తప్ప స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా యాభై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ప్రధానమంత్రిని అనీ చెప్పుతున్న ఈనాటి మోడి ప్రభుత్వం కూడా హిందూ మతంలోని బీసీల కులజనగణన చేయడం లేదన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని అనేసరికి గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన యాభై శాతం రిజర్వేషన్ల సీలింగ్ గుర్తు చేసే ప్రతి రాజకీయ పార్టీ ప్రభుత్వాలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ప్రతిపాదికన పదిశాతం రిజర్వేషన్లు ఇస్తున్నారో బీసీలు గమనించాలన్నారు. అనంతరం కమిటీని ఎన్నుకోగా కన్వీనర్‌గా మహదేవుని జగదీష్ అడహాక్ కమిటీ వేశారు. కో కన్వీనర్లుగా గిరగాని సాంబయ్య, సిలువేరు కొమ్మాలు, ఒర్సు సాంబయ్య, రామగిరి రవికుమార్, గొలనకొండ రవి, బైరాగి రంగయ్య, ఆకారపు మోహన్, సిరిమల్లె నరేందర్, డా.చలం, కే.రమణాచారి, సంగెపు ఎల్లేశంలను ఎన్నుకున్నారు.

## పౌరహక్కుల దినోత్సవం వాయిదా

నల్లబెల్లి, జనవరి 30, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎన్నికల సంఘం గురువారం నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి తీసుకురావడంతో నేడు జరగాల్సిన పౌర హక్కుల దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, ఎన్నికల సంఘం ఆదేశానుసారం వాయిదా వేస్తున్నట్లు స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. ఈ విషయాన్ని మండల ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## జాతిపిత మహాత్మగాంధీకి ఘన నివాళి

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధికారప్రతినిధి తక్కలపల్లి రవీందర్‌రావు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యాగ్రహమే



ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి యావత్తు భారత జాతికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన మహాత్ముడు ప్రపంచానికి సత్యం, అహింస దారి చూపిన జాతిపిత గాంధీ మహాత్ముడని, గాంధీ అహింస వాదంతో ఎంతటి కఠిన లక్ష్యమైనా ఛేదించవచ్చని నిరూపించి వలసవాదుల చేరనుండి అఖండ భారతవనిని విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన జాతిపిత మహాత్ముడు కాంగ్రెస్ పార్టీకి చెందినందుకు మాకు ఎంతో గర్వంగా, అహింసా మార్గంలో ప్రపంచాన్ని కదిలించవచ్చని నిరూపించిన మహనీయుడు మహాత్మగాంధీ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధూకర్, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, పేరం బాబురావు, పట్టణ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరుగు సాంబయ్య, ఇస్లావత్ పద్మాబాయి, ఆదెపు రమాదేవి, పట్టణ కార్యదర్శులు మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్, పట్టణ ప్రచార కార్యదర్శి బొట్ల మనోహర్, ఒకటవ డివిజన్ ఇంచార్జి లకార్సు రమేష్, 16వ వార్డు ఇంచార్జి బాణాల శ్రీనివాస్, 23వ డివిజన్ అధ్యక్షుడు పెద్దపల్లి శ్రీనివాస్, పట్టణ యూత్ కార్యదర్శి దేశిసాయిపటేల్, బైరి కృష్ణ, కొల్లూరి రాజు, నాగెల్లి సారంగం, దోని చేరాలు, కొప్పు గాంధీ, వరంగంటి విక్రమ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....

శాంతి అహింస అసలైన మార్గంగా స్వతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు స్వాతంత్ర సమరంలోని అమరులను గుర్తు చేస్తూ సంస్మరణ దినోత్సవంగా అమరవీరులను గుర్తు చేసుకున్నారు. ఈ వర్ధంతి కార్యక్రమం కుల సంఘాలు వివిధ పార్టీలు, వివిధ సంఘాల యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఆయా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో....

నెక్కొండ పట్టణంలో గాంధీ విగ్రహానికి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు గాంధీ దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, రామారపు రాము, తాళ్లపల్లి చెన్నకేశవులుగౌడ్, బొమ్మరబోయిన రమేష్‌యాదవ్, చల్ల పాపిరెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్దరబోయిన శ్రీకాంత్, ముప్పు వెంకటేశ్వర్‌రెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి, కొత్తకొండ గణేష్, వడ్డె సంతోష్, మహ్మద్ హమీద్, మహ్మద్ అఫ్జల్, మహ్మద్ అమీర్ పాషా, దుర్గాల అశోక్, బానోతు శ్రీకాంత్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### -టిడివివి జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య

నల్లబెల్లి, జనవరి 30, ప్రభాతవార్త

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో వివిధ కేటగిరిలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే అమలు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య స్థానిక సబ్ పోస్టు ఆఫీస్‌లో రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా కలెక్టర్‌కు గురువారం లేక పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలో గత మూడు నెలలుగా ఉపాధిహామీ పథకంలో వివిధ కేటగిరిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు



ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తడంతో విధులకు హాజరు కావాలంటే సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వాపోయారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై స్పందించి ఉపాధిహామీ పథకంలోని వివిధ కేటగిరిల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించి వారిని ఆర్థిక ఇబ్బందుల నుండి విముక్తి కల్పించాలని కోరారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు

### -చలో వరంగల్‌ను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, జనవరి 30, ప్రభాతవార్త

ఫిబ్రవరి 2 ఆదివారం వరంగల్ పట్టణంలో జరిగే హలో ముదిరాజ్ ఛలో వరంగల్ కార్యక్రమాన్ని ముదిరాజ్ కుల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని బీసీ రాజకీయ యుద్ధబేరిని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల



అధ్యక్షుడు దామ సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం ముందు ఛలో వరంగల్ గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జనాభా ప్రతిపాదికన అన్ని రంగాలలో అన్ని పార్టీలలో సముచిత స్థానం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. వివిధ డిమాండ్లతో కూడిన అంశాలను న్యాయబద్ధంగా కల్పించుకోవడం కోసం వరంగల్ పట్టణంలో జరిగే బీసీ రాజకీయ యుద్ధబేరి కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పిట్టల కొమ్మాలు, జక్కుల శ్రీనివాస్, జక్కుల రవి, సారయ్య, రాజమ్మ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి

నెక్కొండ, జనవరి 30, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన శ్రీవికాస్ విద్యాసంస్థల డైరెక్టర్ డా.రెంటాల ఆనందరావు- ప్రమీల కుమార్తె రెంటాల మహిమ సారి ఫంక్షన్ కార్యక్రమానికి హాజరై చిన్నారిని నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, బురుగు నరేష్, గుండ్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోల్ల శివకుమార్ తదితరులు చిన్నారిని ఆశీర్వదించారు.



# సైక్లింగ్ పోటీల్లో సత్తా చాటిన భూపాలపల్లి జిల్లా విద్యార్థులు

**ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో**

**విద్యార్థులకు శాలువాలు కప్పి**

**అభినందించిన ఎమ్మెల్యే జీఎస్సార్**

*గణపురం జనవరి 30 ప్రభాతవార్త*

సైక్లింగ్ పోటీలలో భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని విజయం సాధించడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు గురువారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలో పాల్గొని విజయం సాధించి, భూపాలపల్లికి వచ్చిన విద్యార్థులు కందికట్ల వైష్ణవి, ఈరవేణి అంజలి, ఎండి రుజ్దా నైమా, గన్నంపల్లి హాసిని లకు రాష్ట్రస్థాయిలో పాల్గొన్న చెల్పూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల



విద్యార్థిపవనసుత ,పెద్దాపూర్ , టేకుమట్ల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు గణపురం మోడల్ స్కూల్ చెందిన పసునూటి అభిరామ్ విద్యార్థు లనుఎమ్మెల్యే శాలువాలు కప్పి, మెమెంటోలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన జిల్లా జాతీయస్థాయి సైకిల్ పోటీల్లో పాల్గొని పథకాలు సాధించడం అభినందనీయమని అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఇతర విద్యార్థులు కూడా జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడా పోటీల్లో రాణించాలని సూచించారు. అనంతరం సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమోళి విద్యార్థులకు సరైన సైకిళ్ళు అందుబాటులో లేకపోవడంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించలేకపోతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వారికి అవసరమైన సైకిళ్లను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమోళి, జిల్లా స్పోర్ట్స్ అధికారి చిర్ర రఘు, సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ చాగంటి ఆనంద్, సైక్లింగ్ కోచ్ పెద్దాపూర్ పిటి మమత, కోశాధికారి సాంబరాజు తదితరులు ఉన్నారు.

జయశంకర్ వార్త

## బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

**భూపాలపల్లి బీసీ పొలిటికల్ జాక్**

**వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి శ్రీనివాసరావు**

**మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ**

*గణపురం ఫిబ్రవరి 30 ప్రభాతవార్త*



ఆదివారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానంలో నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని భూపాలపల్లి బిసి పొలిటికల్ జాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. గురువారం గణపురం మండల కేంద్రంలో బీసీ యుద్ధభేరి సభ పోస్టర్ ను బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వర్గాలకు చెందిన వారే కాకుండా ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు యుద్ధభేరి సభకు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు పెండ్యాల సంపత్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్,మామిండ్ల మల్లికార్జున్ గౌడ్,బత్తిని శివశంకర్ గౌడ్, డాక్టర్ జన్నయ్య,సింగం రాజేందర్, గండు రమేష్, వెంపటి భువన సుందర్, బొట్ల శ్రీనివాస్, పుప్పాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ కుల మండల అధ్యక్షుడిగా భగవతా చారి

*చిట్యాల, జనవరి 30 ప్రభాతవార్త:*



విశ్వకర్మ కుల మండల అధ్యక్షుడిగా మండలంలోని జడల్ పేట గ్రామానికి చెందిన మొగులోజు భగవతాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీష్ చారి, ఉపాధ్యక్షులు వీణవంక శ్రీనివాస్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారపు రంగాచార్యులు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా పోలోగు సతీష్ చారి, ప్రధాన కార్యదర్శిగా తిరుమల రాజమోళి చారి, కార్యదర్శిగా కల్వచర్ల కృష్ణమూర్తి సహాయ కార్యదర్శిగా రమేష్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోతుగంటి చంద్రమోళి చారి, సలహాదారులుగా మొగులూరు అశోక చారి, ఇంద్రాల రమేష్ చారి , మాటూరి రమేష్ చారి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలి

**సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్**

*చిట్యాల, జనవరి 30 ప్రభాతవార్త:*



ఎస్సీ వర్గీకరణలను వెంటనే చేపట్టి అమలుపరచాలని నంది అవార్డు గ్రహీత, సిని గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయని మండిపడ్డారు. దశాబ్దాల కాలంగా మాదిగలు రిజర్వేషన్ల పరంగా తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఎస్సీ ల వర్గీకరణ చేపట్టి చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో జాతీయాధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ యువజన రాష్ట్ర అధ్యక్షుడు పుట్ట బిక్షపతి, మండల మండల అధ్యక్షులు దొడ్డే శంకర్, జిల్లా మండల నాయకులు ఓదెలు, మొగిలి, ప్రతా ప్, దాసరపు నరేష్, గోల్కొండ సురేష్, పుల్ల సతీష్, తిరుపతి, కుమార్, రాజ పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళను సందర్శించిన లండన్ దేశస్థుడు

*గణపురం జనవరి 30 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను గురువారం లండన్ కు చెందిన రోజ్ మెల్విన్ సందర్శించారు. ఆయన కాకతీయుల ఆలయాలపై పరిశోధన చేస్తూ హనుమకొండ వేయి స్తంభాల గుడి ఫోర్ట్ వరంగల్ రామప్ప దేవాలయం తో పాటు గణపురం కోటగుళ్లను సందర్శించి వాటి చరిత్రను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కాకతీయుల శిల్ప సంపద ఎంతో అద్భుతమని కొనియాడారు. ఆయన వెంట పర్యటక శాఖ అసిస్టెంట్ ప్రమోషన్ అధికారి, డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రజలందరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

**వెలిశాల పి.హెచ్.సి ఆధ్వర్యంలో**

**కుష్టు నిర్మూలన అవగాహన సదస్సు**

**వెలశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఆశాజ్యోతి**

*టేకుమట్ల జనవరి 30 ప్రభాతవార్త :*



ప్రజలందరూ తమ ఆరోగ్యాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఆశాజ్యోతి గురువారం అన్నారు. ఈ సందర్భంగా వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ కుష్టు నిర్మూలన పై అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం డాక్టర్ ఆశాజ్యోతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాత్మా గాంధీ వర్ధంతి రోజును జాతీయ కుష్టు నిర్మూలన దినంగా పాటిస్తున్నామని, శరీరంపై తెల్ల మచ్చలు, స్పర్శ లేకుండా మొద్దు వారి పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే అట్టి వ్యక్తులు వెంటనే డాక్టర్ను సంప్రదించాలని, కుష్టు నిర్మూలన పై అపోహలు వద్దని, ఈ వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లెప్రీ వలన వస్తుందని, ముఖ్యంగా కుష్టి వ్యాధి చర్మానికి నరాలకు సోకుతుందని, ఈ వ్యాధి బహుళ ఔషధ చికిత్స ఆరు నెలల నుంచి 12 నెల ల వరకు పూర్తి నయమవుతుందని, ప్రారంభ దశలో ఎన్డిటి చికిత్స ఇచ్చినచో కుష్టి వ్యాధి అంగవైకల్యానికి దారి తీయదు అని డాక్టర్ ఆశాజ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశాజ్యోతి, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ మధురిమ, హెచ్ ఇ ఓ జమాలుద్దీన్, హెచ్ వి విజయ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఫార్మసిస్ట్ విద్యాసాగర్, ల్యాబ్ టెక్నీషియన్ బుచ్చిబాబు, స్టాఫ్ నర్స్ కాంచన, చిత్ర, ఏఎన్ఎం లు సంగీత, భాగ్యలక్ష్మి, సునీత, రేణుక, మంజుల, కంటిజెంట్స్ వర్కర్స్ సారయ్య, కృష్ణ, స్వామి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపికైన దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే నిధులను విడుదల చేయాలి

*కాటారం, జనవరి 30, ప్రభాతవార్త*



ధళిత బంధు ధర్మ యుద్ధం ఆద్వర్యంలో కాటారం మండల కేంద్రం లో రాష్ట ప్రభుత్వ ధళిత బంధు నిధుల అంశం పై తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతి స్తు ధాన్యవాధ ములు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. అదే మాదిరిగా గత ప్రభుత్వ హయంలో ఎంపికైన లబ్దిదారులకు వేంటనే నిదులు మంజూరూ చేయాలని కోరారు. ఫ్రీజీంగ్ లో కలేక్టర్ ఏకౌంట్లో ఉన్న నిదులను గ్రౌండింగ్ పూర్తి అయినటువంటి లబ్దిదారుల ఖాతలోకి మళ్ళించాలని ప్రభుత్వనికి మంత్రి శ్రీధర్ బాబుకి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ధళితబంధు సాదన సమితి జిల్లా అద్యక్షులు నముండ్ల సంపత్ మహరాజ్, ఉపాద్యక్షులు వేమునూరి జక్కయ్య, భూతం మధుకర్, కుమ్మరి తిరుపతి, పంతాకాని సడువలి, మంథేన సమ్మయ్య, పులిగంటి రామన్న, జాడి శేఖర్, నార రమేష్, మంత్రి రాజబాపు, పంతకాని లస్మయ్య, నరేష్, చిలువురి వేంకటేష్, ముత్తన్న, జాడి రాజేష్, బౌతు రామయ్య, సీతక్క, అర్చన, తాళ్ళపల్లి నాగేష్,రాజుకుమార్, పేట దేవేందర్, పంతకాని సురేష్,100 మందికి పైగ ధళితబంధు లబ్దిదారులు పాల్గోన్నారు.

## నేటి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

**జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని**

*గణపురం జనవరి 30 ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ , రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మహోత్సవాలలో భాగంగా నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని తెలిపారు. గురువారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ భూపాలపల్లి వరకు నిర్వహించే బైక్ ర్యాలీలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని తెలిపారు. ఇట్టి అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే ,ఇతర శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# క్వింటా మిర్చిని రూ.25వేలకు కొనుగోలు చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి30,ప్రభాతవార్త:

క్వింటా మిర్చి పంటను రూ.25వేలకు కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. గురువారం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ సందర్శించి మిర్చి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మిర్చి దయనీయ స్థితికి పడిపోవడానికి రాష్ట్ర సర్కారు అవలంభిస్తున్న విధానాలే కారణం అన్నారు. వెంటనే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి మిర్చి కొనుగోళ్లు చెపట్టాలన్నారు. గత సంవత్సరం క్వింటా మిర్చి ధర రూ.24వేలు పలికిందని ప్రస్తుతం తెలంగాణలో రూ.13వేలకు క్వింటామిర్చి కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం దారుణం అన్నారు. వ్యాపారులు, దళారులతో




కుమ్మక్కై మిర్చి రైతును చిత్తుచేస్తున్నారని విమర్శించారు. ధర పతనమై దిక్కుతోచని స్థితిలో ఉన్న కర్షకులను ఓదార్చే తీరిక కూడా అధికార పార్టీకి లేకుండా పోయిందన్నారు. దీన్ని బట్టి దళారులకు ప్రభుత్వమే కొమ్ముకాస్తుందన్న విషయం తెటతెల్లం అవుతుందని పెర్కొన్నారు. కనీస మద్దతు ధర లేక కోల్డ్‌స్టోరేజ్‌లో దాసుకుందామంటే అందులోనూ వ్యాపారులు, కమిషన్ ఎజెంట్లే తిష్ట వేస్తున్నారని ఆరోపించారు. మిర్చి ధర విషయంలో రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని లేనియెడల రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, అధ్యక్షుడు గునిగంటి రాజన్న, నల్లపు సుధాకర్, ప్రభాకర్‌రెడ్డి, సోమన్న, జలందర్, కృష్ణయ్య, రమేష్, వెంకన్న, రాంమ్మూర్తి, ఇస్లా, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ

మహబూబాబాద్ రూరల్,జనవరి30,ప్రభాతవార్త:



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుటకు భవిష్యత్‌లో ఉన్నతంగా రూపుదిద్దుకునుటకు కౌన్సిలింగ్ ఎలా ఇవ్వాలనే అంశాలపై ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మోడల్‌స్కూల్స్, కెజిబివి పాఠశాలలో ఒక్కో ఉపాధ్యాయునికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ఏకశీల స్కూల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణ ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు కౌమార దశలో ఎదుర్కొనే సమస్యలను గురించి, వారికి ఎదురయ్యే అయెక్సిటి, ఒత్తిడి తదితర అంశాల గురించి పూర్ణచందర్ వివరించారు. ఆర్.పి మహేష్, కోఆర్డినేటర్ చంద్రశేఖర్ అజాద్, ఎసిజిఈ అప్పారావు, ఎంఈవో శ్రీరాములు, వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్,జనవరి30,ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి డిమాండ్ చేశారు. గురువారం మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని గురుకులాల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ అద్యాపకులు జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని అన్నారు. అన్ని గురుకులాలను ఒకే మేనేజ్‌మెంట్ కిందకు తీసుకరావాలని అన్నారు. అసంబద్దమైన పనివేళలు మార్చాలని, ఆరోగ్య కార్డులు ఇచ్చి కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించాలని, ప్రిన్సిపల్స్, అద్యాపకులకు గెజిటెడ్ హోదా కల్పించాలన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని, కేర్ టేకర్‌లను నియమించి ఉపాద్యాయులపై పనిబారం తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని అన్నారు. రాష్ట్రంలో నూతన విద్యా విదానాన్ని అమలు చేయవద్దని, ప్రీ ప్రైమరి తరగతులను అంగన్వాడిలో కలపకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక లోడ్‌తో వెళ్తున్న లారీలు సీజ్

కురవి,జనవరి30,ప్రభాతవార్త:



మహబూ బాబాద్ నుండి కురవి మీదుగా ఖమ్మం వైపు వెళ్తున్న 6గ్రానైట్ లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు కురవి ఎస్సై గంద్రాతి సతీష్ తెలిపారు. అధిక లోడుతో ప్రయాణం మానవ ప్రాణానికి అత్యంత ప్రమాధకరం అన్నారు.

## కుష్టువ్యాది నిర్మూలనపై అవగాహన

**-డియంహెచ్‌వో మురళీధర్**

మహబూబాబాద్,జనవరి30,ప్రభాతవార్త:



కుష్టువ్యాది నిర్మూలనపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. గురువారం స్థానిక ఐఎంఐ హాలులో ఏర్పాటు చేసిన హై రిస్క్ ప్రగ్నెన్సి ట్రాకింగ్ రెండో బ్యాచ్ శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ స్పర్షలేని మొద్దుబారిన మచ్చలు, రాగి వర్ణపు మచ్చలు గుర్తించినట్లైతే స్థానిక పిహెచ్‌సి వైద్యుని వద్దకు పంపించాలని వ్యాది నిర్ధారణ అయితే పూర్తి చికిత్స అందించి గాంధీజి కలలు కన్న విధంగా భవిష్యత్తులో కుష్ఠువ్యాది రహిత భారత దేశ నిర్మాణంలో అందరు భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫిసర్ డాక్టర్ విజయ్‌కుమార్, ట్రైనింగ్ డాక్టర్ సౌజన్య, ప్రశాంత్, లవరం, నర్సింహా స్వామి, రామకృష్ణ, ఉమాకర్, అరుణ్, శ్రీనివాస్, ఐలయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి


మరిపెడ,జనవరి30,ప్రభాతవార్త:



బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని సిఆర్‌పి దోమల సత్య శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6నుండి14సంవత్సరాల ప్లిలను బడిలో చేర్పించాలని తెలిపారు. పిల్లలు కష్టపడి చదువుకుంటేనే వారి భవిష్యత్తు సమర్ధవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయలు సంపత్, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, సంతోషి, సుధ, లావణ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

## గాంధీజికి ఘన నివాళులు

బయ్యారం,జనవరి30,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని గాంధీ సెంటర్‌లో జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, సూరం సుధాకర్‌రెడ్డి, మాజి ఎంపిపి కిషన్‌నాయక్, తమ్మిశెట్టి వెంకటపతి, యూత్ అధ్యక్షులు మండ నాగరాజు, బోడ రమేష్, పగడాల శ్రీనివాస్, సుమన్, నాగరాజు, మధుకర్, రాజు, రాకేష్, భాషా, ఉపేందర్, శ్రీధర్, వీరన్న, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఘనంగా గాంధీజి వర్ధంతి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,జనవరి30,ప్రభాతవార్త:



భారతదేశం కోసం ప్రాణాలు అర్పించిన బాపూజి మహాత్మగాంధీ వర్ధంతిని సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ కలెక్టరెట్‌లో అమరవీరుల స్మృత్యర్థం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వతంత్ర్య పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫనంగా పెట్టి అమరులై త్యాగదనులుగా నిలిచారన్నారు. వారి త్యాగాలను స్మరిస్తూ భావి తరాలకు తెలియజేయడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్ టొప్పొ, వీరబ్రహ్మాచారి, ఇంచార్జ సూపరింటెండెంట్ మధుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

మహబూబాబాద్ టౌన్,జనవరి30,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని డిటివో జైపాల్‌రెడ్డి అన్నారు. రోడ్డుభద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలో నిర్వహించిన రోడ్ భద్రత క్విజ్ పోటీల్లో విజేతలకు డిటిఓ జైపాల్‌రెడ్డి, డిఈవో రవీందర్‌రెడ్డిలు గురువారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు అవగాహన కల్పిస్తూ పొగమంచులో డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు,ఓవర్ లోడ్ వల్ల జరిగే ప్రమాధాలు, వాహనాల పత్రాలు, సీటుబెల్ట్, హెల్మెట్ ధరించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌లు సాయిచరణ్, వెంకట్‌రెడ్డి, స్కూల్ టీచర్స్, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

## రైతుబంధు, రుణమాఫి కాలేదంటూ నిరసన

కురవి,జనవరి30,ప్రభాతవార్త:

గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలైన రైతుబంధు రాలేదని, రుణమాఫి కాలేదని మండలంలోని హరిదాసు తండాకు చెందిన భూక్య విజయ్, బానోత్ వీరన్న, భూక్య ప్రసాద్‌లు ద్విచక్ర వాహనాలకు బ్యానర్‌లు కట్టి మండలంలోని పొలంపల్లి, స్టేషన్ గుండ్రాతిమడుగు గ్రామాల్లో గురువారం వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత హామిలైన రైతు భరోసా, తులం బంగారం, వృద్దులకు 4వేల ఆసరా పెన్షన్, వరికి రూ.500బోనస్ మహిళలకు రూ.2500తదితర హామిలు అమలు చేయ డంలో పూర్తిగా విఫలమైయ్యారని బైక్‌పై యాత్ర చేపట్టినట్లు తెలిపారు.



## కెజిబివిలో రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ్

నెల్లికుదురు,జనవరి 30, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో నీటి సంరక్షణ ప్రధాన అంశంగా రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ్ ప్రత్యేక పోస్టర్ ఆవిష్కరించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఇల్లందుల సుమలత తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...సైన్సు,గణితం నేర్చుకోవడం ఆనందకరంగా మారడానికి, ఆవిష్కరణకు ప్రోత్సహించడానికి, విద్యార్థుల్లో సాంకేతిక సృజనాత్మకతను పెంపొందించి ఉపయోగించడానికి ఈ కార్యక్రమం చేపడుతారని, పాఠశాలలో నీటి సంరక్షణపై పోస్టర్ రూపొందించినట్లు తెలిపారు. ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నజీయర్ స్వామిచే కళాకారునికి సన్మానం

నెల్లికుదురు,జనవరి 30, ప్రభాతవార్త



మహబూబాద్ జిల్లా జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు, మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన అక్కెర నాగేంద్రచారిని హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో చిన్నజీయర్ స్వామిచే కళాకారునికి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా చారీ మాట్లాడుతూ... ఆర్ట్సు కాలేజీ వరకు చిన్నజీయర్ స్వామి శోభయాత్రను భజనలు, కీర్తనలు, నృత్యాలు, కోలాటాలతో దాదాపు 12వందల మంది జానపద కళాకారులతో స్వచ్ఛందంగా చేపట్టిన క్రమంలో సంతోషించిన చిన్నజీయర్ స్వామి కళాకారుల పక్షాన తనకు సన్మానం చేశారని, స్వామితో సన్మానం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు, కళాకారుల బృందాలు పాల్గొన్నట్లు తెలిపారు.

## గాంధీజి వర్ధంతి వేడుకలు

చిన్నగూడూరు,జనవరి 30,ప్రభాతవార్త




మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కార్యాలయాల్లో గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజి స్వతంత్ర్య ఉద్యమంలో చేసిన పోరాటాలను గుర్తుచేసుకున్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఈ సందర్భంగా వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిప్యూటి తహశీల్దారుకు వీడ్కోలు

చిన్నగూడూరు,జనవరి 30,ప్రభాతవార్త

చిన్నగూడూరు మండల తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటి తహశీల్దారు, ధరణి ఆపరేటర్లు ఉద్యోగరిత్య బదిలీపై వెళ్లడంతో గురువారం కార్యాలయ ఉద్యోగులు శాలువాతో ఘనంగా సత్కరించారు. తహశీల్దారు మహబూబ్అలీ, ఆర్.ఐ వెంకన్న, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అనుమానస్పదంగా వ్యక్తి మృతి : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

నెల్లికుదురు,జనవరి 30, ప్రభాతవార్త



మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో అనుమానస్పదంగా వ్యక్తి మృతి చెందినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన చల్లమల్ల గుట్టస్వామి (54), జనవరి 6న తన ఇంటిముందు ఉన్న చెట్లను చదునుచేసే విషయంలో నాభర్తను పెద్దూరి నర్సయ్య నెట్టి వేయగా కాలుకు దెబ్బలు తగలడంతో ఆస్పత్రిలో చూపించుకున్నప్పటికి నొప్పి తగ్గకపోవడంతో, మళ్ళీ ఆస్పత్రికి వెళ్ళగా కిడ్నీ, లీవర్ డ్యామేజీ అయ్యినవి, డయాలసిస్ చేయాలని చెప్పి మెరుగైన చికిత్సకు వరంగల్ ఎంజిఎం ఆస్పత్రిలో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లుతోపాటు భర్తకు తాగుడు అలవాటు ఉండటం లేక నెట్టివేయబడటం వలన తగిలిని గాయం వలన మృతిచెంది ఉండవచ్చునని అనుమానస్పదంగా బార్య షైమ తెలిపిందున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

## హామీలను అమలు చేయడం లేదని గాంధీ విగ్రహానికి వినతి పత్రం

నర్సింహులపేట,ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీలను ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలేదంటూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించి వినతి పత్రాన్ని ఇచ్చారు. గురువారం మండల కేంద్రంలోని గాంధీ బజార్ లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి అనంతరం ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదంటూ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. హామీల అమలు చేసేదాకా పోరాడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్, మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న, లక్పతి, బాలు, కిషన్ వెంకన్న, వంతడపల బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ తహశీల్దార్‌గా సంజీవరావు

గార్ల, జనవరి30 ప్రభాతవార్త:



గార్ల మండల నూతన డిప్యూటీ తహశీల్దార్‌గా సంజీవరావు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం పదవీబాధ్యతలు చేపట్టారు. నర్సింహుల పేట మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన సంజీవరావు గార్లమండల డిప్యూటీ తహశీల్దార్‌గా విధుల్లో చేరారు. ఇప్పటి వరకు గార్లమండల డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన జాటోత్ సుధాకర్ నాయక్ బదిలీపై నర్సింహులపేట మండలానికి వెళ్ళారు. మండల ప్రజలు తమ రెవిన్యూ సమస్యలు, ధృవీకరణ పత్రాల అవసర నిమిత్తం దరఖాస్తులతో నేరుగా కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## గార్లమండల ఇన్‌చార్జి తహశీల్దార్‌గా కృష్ణవేణి

గార్ల, జనవరి30 ప్రభాతవార్త:



గార్లమండల ఇన్‌చార్జి తహశీల్దార్‌గా కృష్ణవేణి తహశీల్దార్ కార్యాలయంలో గురువారం పదవీబాధ్యతలు చేపట్టారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డోర్నకల్ మండలంలో తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తు గార్ల మండల తహశీల్దార్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన రవీందర్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయంకు ఆటాచ్ చేయడం జరిగింది. రెవిన్యూ సమస్యలు, ధృవీకరణ ప్రతాల నిమిత్తం దరఖాస్తులతో నేరుగా కార్యాలయంలో సంప్రదించాలని ఇన్‌చార్జి తహశీల్దార్‌గా విధుల్లో చేరిన కృష్ణవేణి సూచించారు.

# తొర్రూరు వార్త

## నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరణ

### పలువురు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

ఇనుగుర్తి ప్రభాతవార్త జనవరి 30



నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలానికి ఇంచార్జ్ ఎంపీడీవో గా కేసముద్రం ఎంపీడీఓ హరిప్రసాద్ ను కేటాయించగా గురువారం వారు బాధ్యతలు స్వీకరించారు కాగా ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన హరి ప్రసాద్ ను కాంగ్రెస్ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, చిన్నాల కట్టయ్య, కదిరే జగన్, రావుల మల్లేశం, కామినేని సురేష్, మామిడి జనార్ధన్, శ్రీనివాసరెడ్డి, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఎన్నిక

### అధ్యక్షులుగా ఆది చందు

ఇనుగుర్తి ప్రభాతవార్త జనవరి 30



మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి సంబంధించిన మున్నూరు కాపు సంఘం ఎన్నిక జిల్లా అధ్యక్షులు నీలం శ్రీనివాస్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా గోపి అధ్యక్షతన గురువారం ఎన్నుకున్నారు కాగా అధ్యక్షులుగా ఆది చందు, ప్రధాన కార్యదర్శి కామినేని హరికృష్ణ, కోశాధికారి దాసరి ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు పాశం ఏకాంబరం రాయిలి శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయలు ఉప్పలయ్య, సలుగు హనుమంతు, కమటం శ్రీనివాస్, కామినేని బాలరాజు, బొల్లం చంద్రయ్య, దాసరి ఉప్పలయ్య, ఆది వీరయ్య, రాయలు గంగాధర్, కామినేని సురేష్, మామిడి శోభన్, పింగిలి శ్రీనివాస్, మలిశెట్టి రవి, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల హాడ్ హాక్ కమిటీ ఎన్నిక

ఇనుగుర్తి ప్రభాతవార్త జనవరి 30



మండలంలో ని ఎమ్మార్పీఎస్ మండల అడ్ హాక్ కమిటీని మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య అధ్యక్షతన గురువారం ఎన్నుకున్నారు కన్వీనర్ గా గుజ్జునూరి నరేష్ మాదిగ, కో కన్వీనర్ గబ్బిటి సురేష్ మాదిగ, ప్రచార కార్యదర్శి పసునూరి చంపయ్య మాదిగ, పోకన్వీనర్లుగా బూర రాజేష్, పసునూరి కార్తీక్, కూరెల్లి నాగేందర్ మాదిగ, గౌరవ సలహాదారు గుజ్జునూరి బాబురావు మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు మహా ప్రదర్శన జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## రాజకీయ ఫ్లెక్సీలు తొలగింపు

*గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త*

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయపార్టీల నాయకులకు చెందిన ఫ్లెక్సీల తొలిగింపుకు అధికారులు చర్యలు చేపట్టారు.



ఈమేరకు గూడూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారితో పాటు పలు రోడ్లపై పెట్టి ఉంచిన వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను గురువారం గ్రామపంచాయతి ఆధ్వర్యంలో తొలిగించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, ఒక గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ క్రమంలో ఎన్నికల కోడ్ కూడా అమలులోకి రావడంతో దానిని అమలు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈమేరకు అమలు చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా గురువారం గూడూరు గ్రామపంచాయతి పరిధిలో ఫ్లెక్సీల తొలిగింపు ప్రక్రియ చేపట్టారు. ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, పంచాయతి కార్యదర్శి అశోక్‌ల ఆధ్వర్యంలో సిబ్బంది ఫ్లెక్సీలను తొలిగించారు. ఫ్లెక్సీలు తొలిగిస్తున్న విషయం తెలుసుకున్న కొంతమంది నాయకులు తమ ఫ్లెక్సీలు తామే తీసుకొని భద్రపరచుకున్నారు.

## పాఠశాలకని వెళ్లి అదృశ్యం

*గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త*

సంక్రాంతి సెలవుల తర్వాత తిరిగి పాఠశాలకని వెళ్లి విద్యార్థి అదృశ్యమైన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. విద్యార్థి తల్లిదండ్రులు గురువారం ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన గురించి తెలిసింది. ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కేసముద్రం మండలంలోని కోమటిపల్లితండాకు చెందిన ఇస్లావత్ చరణ్ అనే విద్యార్థి గూడూరు మండలంలోని సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో చదువుకుంటున్నాడు. సంక్రాంతి సెలవులకని ఇంటికి వెళ్లిన చరణ్‌ను సెలవుల తర్వాత ఈనెల 23న అతని తండ్రి నరసింహ తమ ద్విచక్రవాహనంపై సీతానాగారం పాఠశాల వద్దకు తీసుకు వెళ్లి గేటు ముందు దించి తిరుగుముఖం పట్టాడు.



కాగా గురువారం ఉదయం చరణ్ మిత్రుడైన అదే పాఠశాలలో చదువుకుంటున్న వికాస్ అనే బాలుడు చరణ్‌ను ఇంకా పాఠశాలకు ఎందుకు పంపించడం లేదని తండ్రి నరసిం హను అడగడంతో చరణ్ పాఠశాలలో లేడన్న విషయం బయటపడింది. దీంతో వెంటనే బాలుడి ఆచూకి కోసం ప్రయత్నించిన తల్లిదండ్రులు అదేరోజు సాయంత్రం తమకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బాలుడి ఆచూకి తెలిపిన వారికి పారితోషికం కూడా ఇవ్వనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ మొబైల్ 8712656962 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## రవికుమార్‌ను పరామర్శించిన మాజీ ఎంపి

*గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త*

ఇటీవల పితృవియోగానికి గురైన రాష్ట్ర వన్యప్రాణి సంరక్షణ మండలి మాజీ సభ్యుడు, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు బానోతు రవికుమార్ తండ్రి బిచ్యానాయక్ ఇటీవల మృతి చెందగా మహబూబాబాద్ మాజీ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత గురువారం రవికుమార్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిచ్యా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంఎంసి చైర్మన్ పరకాల శ్రీనివాస్‌రెడ్డి, యార్ల మురళీధర్‌రెడ్డిలతో పాటు పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థి కుటుంబానికి గురువుల సాయం

*గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త*

విద్యార్థులకు తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధించడమే కాదు వారి



బాధల్లో కూడా తాము పాలు పంచుకుంటామని మండలంలోని మచ్చర్ల హైస్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు నిరూపించుకున్నారు. ఆ పాఠశాలలో ఎస్ఎస్‌సి చదువుతున్న బాలిక ఈసాల వెన్నెల తల్లి ఈసాల రమ అకాల మరణం చెందగా పాఠశాల ఉపాధ్యాయులు వారి ఇంటికి వెళ్లి విద్యార్థిని, కుటుంబ సభ్యులను ఓదార్చారు. తమ వంతు సాయంగా స్వంత డబ్బుతో ఖరీదు చేసిన క్వింటా సన్న బియ్యాన్ని దశదిన కర్మల కొరకు అందజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మంగీలాల్, ఉపాధ్యాయులు చంద, బాలమురళీధర్, రాజేందర్, రఘువీర్, మంగీలాల్, రమేష్, దేవేందర్‌లు పాల్గొన్నారు.

## వైకుంఠదామాన్ని శుభ్రం చేయించిన నాయకుడు

*గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త*

ఏ పదవీ లేకున్నా ప్రజా సమస్యలపై దృష్టి సారించి స్వచ్ఛందంగా వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న గూడూరుకు చెందిన మాజీ వార్డు సభ్యుడు,



కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ మరో సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. గూడూరు పట్టణ శివారులో పాకాలవాగు ఒడ్డున ఉన్న హిందూ స్మశాన వాటిక ప్రాంగణమంతా పిచ్చి చెట్లతో మూసుకొని పోగా తన స్వంత డబ్బు వెచ్చించి జెసిబి సాయంతో గురువారం ప్రాంగణమంతా శుభ్రం చేయించారు. వైకుంఠదామం దుస్థితి గురించి స్థానికులు తన దృష్టికి తెచ్చిన క్రమంలో దానిని శుభ్రం చేయించినట్లు కొమ్మాలునాయక్ తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మహాత్ముడి విగ్రహానికి బిఆర్ఎస్ వినతిపత్రం

*గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలేదని ఆరోపిస్తూ అందుకు నిరసనగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి బిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. మహాత్ముడి వర్థంతి సందర్భంగా గూడూరులోని నెక్కొండ రోడ్డులో గల ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించిన అనంతరం ఈ వినతి పత్రం అందజేసారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టి యేడాది దాటిపోయినా వాటిని ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కాంగ్రెస్‌పార్టీ విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్‌తో పాటు చీదురు వెంకన్న, భూక్యా సురేష్‌నాయక్, ఎల్లయ్య, యాదగిరి, రమేష్, నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.






## అమర వీరుల పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*కొత్తగూడ జనవరి 30 ప్రభాత వార్త*

అమర వీరుల దినోత్సవము, సర్వోదయ దినోత్సవము, లేదా షహీద్ దివాస్ గాంధీ వర్ధంతి సందర్భమున గురువారం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నంత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో



పలు కార్యక్రమములు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారి మెమో ప్రకారణ మాట్రెస్ దే సందర్భమున విద్యార్థి నీలతో పార్య క్రమాలు చేయాల్సినది తెలియజేశారు అమర వీరులను మృతి కి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. విద్యార్థినిలకు వ్యాసరచన, వకృత్వ పోటీలు అమరవీరుల దినోత్సంపై నిర్వహించారు. అనంతరం విద్యార్థినిలు దేశభక్తి గే యాలు, పాడారు డాన్సులు, లఘు నాటికలు ప్రదర్శించారు దేశ స్వాతంత్యం కోసం మహాత్మగాంధీ నాయకత్వాన అనేక మంది నాయకులు, ప్రజలు పోరాటం చేశారు ఈ పోరాటంలో ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారు. స్వాతంత్రం వచ్చిన రోజున 30.01.1948 రోజున నాధూరాం గాడ్సే చేతిలో గాంధీ హత్య కు గురికావడం జరిగింది. కావున అమర వీరుల దినోత్సవముగా జరుపుకోవాలని నిర్ణయించడం జరిందన్నారు. వివిద పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు.

## మినిమం టైంస్కేల్ ఇవ్వాలి

*గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త*

కస్తూర్బా విద్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రభుత్వం మినిమం టైస్కేల్‌ను వర్తింపజేయాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేసారు. మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా విద్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కెజిబివి సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సిని, డిఎలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులపై పుస్తకం

*కేసముద్రం, జనవరి 30, ప్రభాతవార్త*

తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో పాల్గొన్న ఉద్యమకారుల గురించి వివరించే ఒక పుస్తకం ముద్రిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చాగంటి కిషన్ అన్నారు. కేసముద్రంలో గురువారం నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు తొలిదశలో, మలి దశలో కొనసాగిన ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలన్నింటితో ఈ పుస్తకాన్ని ముద్రించడం జరుగుతుందని, ఆయా ఉద్యమకారులు తమ బయోడాటాతో ఉద్యమంలో పాల్గొన్న ఫోటోలు, న్యూస్ క్లిప్పింగులు పూర్తిస్థాయిలో ఫిబ్రవరి 15 లోపు ఫోరం ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌కు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫోరం ప్రతినిధులు గుగులోతు దస్రునాయక్, షేక్ ఖాదర్, దండు శ్రీనివాస్, కన్న యాకయ్య, అల్లం వెంకన్న, బాలుమోహన్, నర్సింహారెడ్డి, వెంకటయ్య, పరమేశ్వర్, మలేంద్రం, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

## ఆర్గనైజన్ మరియు హోంగార్డ్స్ అడిషనల్ డీజీపీ స్వాతి లాక్రా




**వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త:**
డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆర్గనైజన్ మరియు హోంగార్డ్స్ అడిషనల్ డీజీపీ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ తనిఖీకై గురువారం ఉదయం పోలీస్ అతిథి గృహానికి చేరుకున్న అడిషనల్ డీజీపీకి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనిఖీలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషనల్ డీజీపీ ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగం పనీతీరును, శాంతి భద్రత నియంత్రయణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా అడిషనల్ డీజీపీ వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ డీజీపీ మాట్లాడుతూ మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రధాన్యత ఇవ్వాల్సి వుంటుందని. మహిళ రక్షణకై ఏర్పాటయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితం వ్యహహరించాల్సి వుంటుందని. బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, స్టేషన్ అధికారులకు భరోసా కేంద్రం పనితీరు తెలిసే విధంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి కేంద్రం కార్యాకలపాలను తెలుసుకోవాలని, ప్రధానంగా విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తుపదార్థాలు , సైబర్ నేరాలు, ర్యాగింగ్‌లపై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాల్లో సేఫ్టీ వుమెన్, యాంటీ డ్రగ్స్, స్టేఫ్టీ ట్రాఫిక్, యాంటీ ర్యాగింగ్ క్లబ్స్‌ను ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, వీటీపై పోలీస్ జాగృతి కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించాలని, బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలకోసం నిరంతరం తనిఖీలు కోనసాగించాలని అడిషనల్ డీజీపీ తెలిపారు. అనంతరం కమినరేట్ కార్యాలయములోని డాగ్ స్కాడ్, ఆర్మూడ్ రిజర్వ్‌లోని ఆయుధగారంతో పాటు నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్రనాయక్, ఏ.ఎస్పీలు చేతన్, మనాన్ భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటగుళ్ళను సందర్శించిన లండన్ దేశస్థుడు



**గణపురం జనవరి 30 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను గురువారం లండన్ కు చెందిన రోజ్ మెల్విన్ సందర్శించారు. ఆయన కాకతీయుల ఆలయాలపై పరిశోధన చేస్తూ హనుమకొండ వేయి స్తంభాల గుడి ఫోర్ట్ వరంగల్ రామప్ప దేవాలయం తో పాటు గణపురం కోటగుళ్లను సందర్శించి వాటి చరిత్రను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కాకతీయుల శిల్ప సంపద ఎంతో అద్భుతమని కొనియాడారు. ఆయన వెంట పర్యటక శాఖ అసిస్టెంట్ ప్రమోషన్ అధికారి, డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్ తదితరులు ఉన్నారు.

# నెరవేరిన ఘన్‌పూర్ ప్రజల చిరకాల వాంఛ

## రేపు డివిజన్‌కేంద్రంలో కోర్టుభవనం ప్రారంభం

## జిల్లా జడ్జి డి.రవీంద్ర శర్మ




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఎంతోకాలంగా ఎదురుచూసునతన్న స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంత ప్రజల చిరకాలం వాంఛ ఎట్టకేలకు నెరవేరినట్లు అయ్యిందని, కక్షి దారులకు సొమ్ముతోపాటు సమయం వృధాకాకుండా కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కోర్టు భవనం ప్రారంభిస్తున్నట్లు జిల్లా జడ్జి డి.రవీంద్ర శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘన్పూర్ డివిజన్‌కేంద్రంలో కోర్ట్ భవనంను హైదరాబాద్ నుండి హైకోర్ట్ జడ్జి సూరేపల్లి నంద జిల్లాకు విచ్చేసి ఫిబ్రవరి 1వ తేదీ శనివారం సాయంత్రం ప్రారంభించనున్నట్లు జిల్లా జడ్జి డి.రవీంద్ర శర్మ తెలిపారు. 2022, జూన్ 01వ తేదీ నుండి జనగామ జిల్లాలో జిల్లాకోర్టు సేవలు అందిస్తుండగా, మారుమూల ప్రజలకు కూడ అదేవిధంగా సకాలంలో సత్వరమే న్యాయసేవలు అందించేలా సుమారు 35కి.మీ. దూరప్రాంత ప్రజల శ్రమతగ్గించాలని, వారిసౌలభ్యం కోసం ఈన్యాయస్థానం ఏర్పాటు చేస్తున్నారు. హైకోర్ట్ ఆదేశాలను ప్రభుత్వం జి.ఓ.ఎమ్.ఎస్. నెం.60, తేదీ.5 102023న స్టేషన్‌ఘన్పూర్‌లో కోర్ట్ భవనం మంజూరు చేయడమేగాక జిల్లా కలెక్టర్ ఎస్సి బాలుర వసతి గృహం కేటాయించగా హైకోర్ట్ భవన మరమ్మతులు కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పూర్తైన భవనాన్ని జనగామ జిల్లాకు అడ్మినిస్ట్రేషన్ జడ్జిగా ఉన్న హై కోర్ట్ జడ్జి సూరేపల్లి నంద ఆర్‌ఓసి నెం.63/2025, తేదీ. ఈనెల 20న ఉత్తర్వులు జారీచేస్తూ త్వరలో ప్రారంభించాలని ఆదేశించినందున 2025,ఫిబ్రవరి 01వ తేదీన ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేశారు. అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కె.సందీప జూనియర్ సివిల్‌జడ్జి కమ్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ ఇంచార్జ్ జడ్జిగా వ్యవహరించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రవీంద్రశర్మ ,జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సి. విక్రమ్, సీనియర్ సివిల్ జడ్జి ఈ.సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.శశి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప, జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా, డిసిపి రాజమహేంద్ర నాయక్, జిల్లా అధికారులతో పాటు స్టేషన్‌ఘన్పూర్ న్యాయవాదులు, జనగామ న్యాయవాదులు, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్లు , జిల్లా బార్ అసోసియేషన్, పాల్గొంటారని తెలిపారు.

# ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల అందజేత

## జిల్లా కలెక్టర్‌షేక్ రిజ్వాన్‌బాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధానసమావేశ మందిరంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్, జెడ్పీ సీఈవో మాధురీషా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏఓ మన్సూర్‌లతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాల అమలుకు ఎంతగానో కృషి చేసిన జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయిపరిశీలన, గ్రామసభలను విజయవంతం చేసిన మండలప్రత్యేక అధికారులకు, వారిబృందాలకు, రెవెన్యూ విభాగం, ఎంపిడిఓలు, తహసీల్దార్‌లు, డిప్యూటీ తహసీల్దార్లు, విద్యుత్, వైద్యారోగ్య, విద్య, ఎక్సైజ్, ఇలా వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులందరికీ ఉత్తమ ఉద్యోగి, ఉద్యోగినులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా అన్నం సత్యపాల్ పటేల్ జనగామ అదనపు కలెక్టర్ సీసీ, అలాగే రఘునాథపల్లి మండలం నాయబ్ తహసీల్దార్ లు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. అంతకుముందు టీఎన్జీవోస్, పశుసంవర్థక ఫోరం, వ్యవసాయశాఖ వారి దైనందినలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, ఇతర వివిధశాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మినీ జాతరకు ముస్తాబైన దేవాదాయ పనులు



**తాడ్వాయిప్రభాతవార్త (30 జనవరి)**
మినిజాతరను పురస్కరించుకుని భక్తుల కోసం చేపట్టిన పనుల్లో దాదాపుగా పూర్తయి నట్లుగానె ఉంది. గద్దెల సపరియాలలొగల క్యాలైన్లకు రంగులు, భక్తులకు నీడ కల్పించుటకు చలువ పందిళ్లు నిర్మాణం పనులు వారంరోజుల ముందుగానె ముగిశాయి. మేడారంలోని సమ్మక్క గుడి, కన్నెపెల్లి లోని సారలమ్మ గుడీ రంగులు వేయడం అలకరణ పూర్తికావడం జరిగింది. భక్తులు తభనీలాలు సమర్పించె కళ్యాణ కట్లలను రంగులతొ ఆలంకరించారు. గతంలొ కంటె ఈసారి నిర్వహించె మినిజాతరకు ఎండొ మెంటు అధిచారులు పనులను తొందరగా ప్రారంభించి పూర్తిచేయడం ఎంతొ బాగుంది. ఈపనులను ఈ వో రాజేందర్ ఆదేశాల మేరకు చేపట్టారు సిబ్బంది క్రాంతి కుమార్, మధు, రాజేశ్వరరావు రఘపతి, దనుంజయ పర్యవేక్షన లొ సాగాయి. మేడారం, కన్నెపెల్లి, దొడ్ల, పూనుగొండ్ల గ్రామాలలోని గుడులు జాతరకు అభివృద్ధి పనులు ముస్తాబు చేసారు. ఇకపోతే గద్దెల చుట్టుగల సాలహారం చుట్టు హైమస్ లైట్లను అమర్చె పనులు మిగిలాయి. ఈ పనులు కూడా ఫిబ్రవరి రెండు మూడు రోజులలో పూర్తి చేయనున్నట్లు తెల్సింది. ఈపనులను పైఉన్నతాదికారులు పరశీలించి చాలా బాగున్నాయని, అభినందించారు. ఎండతీవ్రత పెరుగుతుంది. చలువపందిళ్ల వలనభక్తులకు నీడ కల్పించి నట్లయింది. భక్తులుకూడ సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈసారిభక్తులు ముందస్తుగ మొక్కులు సమర్పించు కుంటున్నారు. దీంతొ ప్రతీరోజు గద్దెలపై మొక్కుబడులు పెరిగాయి.

ముందస్తుగా దేవాదాయ పనులు పూర్తి

జాతర పరిసరాల్లో పనులు పూర్తి చేసిన అదికారులు

పూజారుల విశ్రాంతి గృహం, దేవతల ఆలయాలు..



# 420 హామీల అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం

**ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో బీఆర్ యస్ మండల నాయకులు సానికొమ్ము రమేష్ రెడ్డి మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమోళి అధ్యక్షతన అమలు కానీ 420 హామీలకు మహనీయుడు గాంధీ గారి విగ్రహానికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై 420 హామీల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తీళిళీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అహింసా మార్గంలో పోరాడిన యోధుడు గాంధీజీ

### ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు

*పరకాల జనవరి 30( ప్రభాత వార్త )*

భారతదేశానికి స్వతంత్రం కోసం అహింస మార్గంలో పోరాడిన



యోధుడు మహాత్మా గాంధీ అని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు కొనియాడారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ.. దేశానికి స్వతంత్రం తీసుకురావడంలో మహాత్మా గాంధీ అహింస మార్గంలో సాధించి పెట్టారని గుర్తు చేశారు. మహాత్ముడు నమ్మిన సత్యం, అహింస మార్గంలో మనందరం నడుచుకోవాలని, ప్రతి ఒక్కరు తమ జీవిత విలువలకు తమను తాము పునఃసమీక్షించుకోవాలన్నారు. మహాత్ముడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపిఓ ఇందిర,పంచాయతీ కార్యదర్శులు వెంకట లక్ష్మణ్, కార్యాలయ సిబ్బంది ప్రియాంక, మసూద్ టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, సుమలత, ఈజియస్ సిబ్బంది మొగిళి, శ్రీకాంత్ రమేష్, అనిత పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో పై అవగాహన సదస్సు..

*పరకాల జనవరి 30 (ప్రభాతవార్త )*

పరకాల పట్టణంలోని సివిల్ హాస్పిటల్ లో గురువారం శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అవగాహన కార్యక్రమం




నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, లింగ సమానత్వం, బాల్యవివాహాల, ఫోక్సో గురించి, మహిళల చట్టాలపై , మిషన్ శక్తి, బిబిపి పథకాలు , సుకన్య సమృద్ధి యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, మహిళలకు పురుషులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ బాల కృష్ణ, గైనాకలజిస్ట్ కవిత , మోనిక , డాక్టర్ స్వాతి , సిడిపిఓ స్వాతి ఏసిడిపిఓ భాగ్య లక్ష్మి సూపర్వైజర్ హేమలత, జెండర్ స్పెషలిస్ట్ మానస, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## గాంధీ మార్గం అనుసరణీయం

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్

*పరకాల జనవరి 30 (ప్రభాత వార్త )*

జాతిపిత మహాత్మ గాంధీ చూపిన మార్గాన్ని మనమందరం అనుసరించాలని కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యానికి పోరాడిన గొప్ప వ్యక్తి గాంధీజీ అన్నారు. సత్యం, అహింస గాంధీజీ నమ్మే సిద్ధాంతలు అయితే, సహాయ నిరా కరణ, సత్యాగ్రహం ఆయన ఆయుధాలన్నారు. నూలు వడికి, మురికివాడలు శుభ్రంచేస్తూ, అన్నికులాలు, మతాలు ఒకటేనని చెప్పిన మహాను భావుడన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశంపై చెరగని ముద్ర వేసిన గాంధీజీ 1948 జనవరి 30న హత్యకు గురయ్యారన్నారు. బాపూజీ చూపిన సత్యం, అహింస మార్గాలు భావితరాలకు బంగారు బాటలుగా నిలిచాయని తెలిపారు. గాంధీ సిద్ధాంతాలు, ఆశయాలు అందరికీ స్ఫూర్తిదాయకం. మహాత్ముడి పోరాటం ప్రపంచమంతటికీ ఆదర్శమేనని పేర్కొన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి మహౌన్నత వ్యక్తిగా అవతరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్నాలగోనాథ్, చందుపట్ల రాఘవరెడ్డి, పసుల రమేష్, మార్క రఘుపతి గౌడ్, పబ్బ శ్రీనివాస్, లక్కం వసంత, ఉడుత అరుణ్, బొచ్చు జెమిని గొట్టి రమేష్ ,దుప్పటి రాజేష్, మార్క రజనీకాంత్, ఎండి అలీ, సూదమల్ల కిషోర్, ఎండి సాధిక్ పాషా, అనిల్ ,సుధీర్ బాబు, కిషన్, బొచ్చు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మాట ఇచ్చాం... అమలు చేసాం

### మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ రజాక్

*పరకాల జనవరి 30 (ప్రభాత వార్త )*

ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం పాటుపడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేస్తుందని మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ రజాక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇచ్చిన మాట



ప్రకారం ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, గత బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఏ ఒక్కరికి నూతన రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల వాగ్దానం లో భాగంగా నాలుగు పథకాలను ఒకేసారి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. 6 గ్యారంటీల పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పదేళ్ళ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో అధిక శాతం బీసీలు పొందుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీగా పెట్టుబడులు తీసుకురావడం అభినందనీయమని అన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## గాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శం.

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి.

*శాయంపేట, జనవరి 30, ప్రభాతవార్త:*

జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం, అహింస మార్గం దేశ ప్రజలందరికీ ఆదర్శం కావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులతో కలసి ఆయన చిత్రపటానికి మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సత్యం, అహింసలే ఆయుధంగా గాంధీ స్వరాజ్య సంగ్రామ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికారని, జాతిపిత మార్గాన్ని అనుసరిస్తూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం రవి, ప్రపంచ రెడ్డి, వరదరాజులు, రాజేందర్, కట్టయ్య, వీరన్న, రాము, లింగమూర్తి, కుమారస్వామి పాల్గొన్నారు.



## కుష్టు వ్యాధి నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ...

### డిఎంహెచ్ఓ అప్పయ్య

*ప్రభాతవార్త సుబేదారి:*

కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి సమిష్టిగా కృషి చేయాలని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య గారు విజ్ఞప్తి చేశారు. జాతీయ కుష్టు నిర్మూలన దినం సంధర్భంగా ఈ రోజు ఫాదర్ కొలంబొ నర్సింగ్ కాలేజీ ఆవరణ లో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం 2 నిమిషాల పాటు మోనం పాటించడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలందించిన మహాత్మా గాంధీ వర్ధంతి అయిన జనవరి 30 న జాతీయ కుష్టు నివారణ దినం జరుపుకుంటున్నామని అలాగే ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కలిగించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రభుత్వ విభగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు విశిష్టమైన సేవలు అందించడం వల్ల ప్రేవలెన్స్ రేటు ఒకప్పుడు 10000 జనాభాకు 80 నుండి 100 కేసులు ఉండగా ప్రస్తుతం 10000 జనాభాకు ఒకటి కంటే తక్కువగా నమోదు అవుతున్నాయన్నారు. తొలి దశలోనే గుర్తించి బహుళ ఔషధీ చికిత్స ద్వారా 612 నెలలపాటు తగిన చికిత్స అందించినట్లయితే పూర్తిగా నయమవుతుందని ఎలాంటి అంగవైకల్యానికి గురికాకుండా కాపాడవచ్చునన్నారు. ఈ సందర్భంగా సర్వ ప్రేమ సొసైటి మరియు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులను అభినంధించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లేప్రాసి విభాగంలో పని చేసి రెటైర్ అయిన పారా మెడికల్ అధికారుల సంఘం శ్రీ గురు ప్రకాష్ గారి అధ్వర్యంలో వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, సెల్ఫ్ కేర్ కిట్స్ అందించడం జరిగింది. ప్రతి సంవత్సర జనవరి 30 వ తేదీన తాము పని చేసిన సేవలకు కొనసాగింపుగా ఒక్కో సంవత్సర ఒక్కో ప్రాంతంలో ఈ కార్యక్రమంలో పాల్గొంటూ తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారన్నారు. వీరిని ఇద్దరు డిఎంహెచ్ఓ లు అభినందించారు. వరంగల్ డిఎంహెచ్వో డాక్టర్ బి. సాంబశివ రావు గారు మాట్లాడుతూ జాతీయ కుష్టి నిర్మూలన కార్యక్రమంలో పని చేసిన సిబ్బంది ఎన్నో ప్రతి కూల పరిస్థితులలో లేప్రాసి అంటే ఒక సామాజిక సమస్యగా ఉన్న నేపథ్యంలో చాలా కష్టపడి పని చేశారన్నారు. పాఠశాల విద్యార్థులకు కూడా అవగాహన కలిగించాలని అలాగే కుష్టు వ్యాధి పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగించాలని ఆయన కోరారు. ప్రజలు కూడా శరీరంపై పాలిపోయిన రాగి రంగు మచ్చలు ఉండడం, అలాగే స్పర్శ లేకపోవడం గమనించినట్లయితే ఆరోగ్య సిబ్బందికి గాని డాక్టర్ గాని చూపించాలన్నారు. అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు గారు జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరిస్తూ ప్రస్తుతం జిల్లాలో పిబి కేసులు 17 మల్టీ బ్యాసిల్లై కేసులు 21 ఉన్నాయని అలాగే గ్రేడ్ 2 పాత కేసులు అంగ వైకల్యంతో బాధపడుతున్న 86 మందికి ఎంసిఆర్ చెప్పులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు ఉదయం వైద్య ఆరోగ్య సిబ్బంది, సర్వ ప్రేమ సొసైటి సభ్యులు, ఫాదర్ కొలంబొ నర్సింగ్ కాలేజీ విద్యార్థులతో మదర్ తెరిస్సా విగ్రహం నుండి సమావేశ ప్రాంగహమ్ నుండి నిర్వహించిన ర్యాలీ ని అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు గారు జెండా ఊపి ప్రారంభించారు. అలాగే ఫాతిమా జంక్షన్ లో మానవ హారం నిర్వహించడం జరిగింది. ఉత్తమ సేవలు అంధించిన జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీ సందేల శ్రీనివాస్, డిపిఎంఓ లు సతీష్ రెడ్డి, రవీందర్ లకు ప్రశంస పాత్రలు అండ చేయడం జరిగింది. సమావేశం అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరు కలసి కట్టుగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు గారు, ఫాదర్ కొలంబొ నర్సింగ్ కాలేజీ డైరెక్టర్ ఫాదర్ సంపత్ కుమార్, ప్రిన్సిపల్ మాధవి, జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ హిమ బిందు, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, బోడగుట్ట వైద్యాధికారి డాక్టర్ సృజన, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఫిజిఓథెరపిస్ట్ నరసింహ రెడ్డి, సర్వ ప్రేమ సొసైటి నుండి డాక్టర్ సత్యానారాయణ, సభ్యులు భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, రిటైర్డ్ డిపిఎంఓ శ్రీ ప్రభాకర్ రెడ్డి, డిపిఎంఓ లు సతీష్ రెడ్డి, రవీందర్, అనుపమ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లేప్రాసి విభాగంలో పని చేసి రెటైర్ అయిన పారా మెడికల్ అధికారుల సంఘం సభ్యులు, ఆశా లు, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారిహను మకొండ జిల్లా జిల్లా పౌర సంబందాల శాఖాధికారి గారి ద్వారా అన్ని పత్రికలలో ప్రచురణ నిమిత్తం సమర్పించనైనది.



## బాపూజీకి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*రాయపర్తి ప్రభాతవార్త జనవరి 30*

రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అహింస సత్య గ్రహం అనే ఆయుధాలతో భారత స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత స్వర్గీయ మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి త్యాగాలను స్మరించుకుంటూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించినా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం



రాయపర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న స్వరాజ్య స్థాపనకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, బాపూజీ సేవలను స్మరించుకొని, భారత స్వాతంత్ర సంగ్రామంలో అహింస మార్గాన్ని ఎంచుకొని దేశం కోసం గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు,దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గాంధీజీ జీవితం ఒక పటనీయ గ్రంథమని,మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి ,పాలకుర్తి సోమనాధ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు,ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల మైనారిటీ సేల్ అధ్యక్షులు ..ఎండీ అఫ్రోజ్ మండల ఏస్సీ ..చిర్ర మల్లయ్య, మండల ముఖ్య నాయకులు: ఎసి రెడ్డి శ్రీనివాసరెడ్డి,ఊళ్ళేగుల యాదగిరి,ఊళ్ళేగుల నర్స య్య,ఐరెడ్డి ఎల్లా రేడ్డి,ఎండీ రఫీ,కచనపల్లి వనజా రాణి,ఎండీ. ఉస్మాన్,మద్దెల వెంకన్నబై రఫి,నరసింహుల ర్నామ్మూర్తి, సయ్యద్ మైనుద్దీన్,జక్కుల సారంగం,ముద్రబోయిన వెంకన్న,మచ్చ సంతోష్, వెంకన్న, యూత్ నాయకులు పీరాని ప్రవీణ్,గిరిగాని వేణు,కందుకూరీ కృష్ణా,ఐత కామలాకర్,చెగోడా సాయి కుమార్, చెడుపాక రాజు,మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను ప్రగతి పథంలో నడిపింది బిఆర్ఎస్

### 420 హామీలతో మోసం చేసింది కాంగ్రెస్:

### మాజీ జెడ్పి చైర్మన్ సుధీర్ కుమార్

*భీమదేవరపల్లి జనవరి 30 ప్రభాతవార్త:*

తెలంగాణను ప ది ఏళ్ల పాలనలో ప్రగతి పదంలో నిలిపింది బిఆర్ఎస్ అని మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ అన్నారు. గురువారం రోజున కొత్తకొండ గాంధీ కూడలి వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేంద్ర ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ సుధీర్ హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించే అనంతరం వారు మాట్లాడుతూ 420 హామీలతో వాగ్దానాలు చేసి ఒక్క హామీలు కూడా నెరవేర్చకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటర్ లో వచ్చి ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రగల్బాల్ పలికి ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చకుండా అసమర్థ పాలన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా పథకం కింద 15000 ఎకరాకు ఇస్తామని నమ్మబలికి వర్షాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి యాసంగికి 6000 ఇస్తామని రైతులను అప్పుల పాలు చేస్తున్నారని అగ్రహించారు. మహిళలకు 2500, వృద్ధాప్య వితంతు పెన్షన్లు పెంచిన పెన్షన్ అమలు చేయక అసమర్థత నిరూపించుకున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి మంచి బుద్ధిని ప్రసాదించాలని గాంధీని వేడుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అయినా మాజీ జడ్పిటిసి వంగ రవి శనిగరం సదానందం దార్నా శ్రీనివాస్ రాజ్ కుమార్ రాజిరెడ్డి అప్పని బిక్షపతి మాడుగుల అశోక్ సుధాకర్ మాడిశెట్టి కుమారస్వామి దసరా బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



## హామీలు నెరవేర్చని కాంగ్రెస్ వినూత్నంగా గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేత

*ఐనవోలు,ప్రభాతవార్త*

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి అమలు చేయని తీరు కు నిరసనగా బిఆర్ఎస్ నాయకు లు తక్కలపల్లి చందర్ రావు,ఉస్మ న్ అలీ మరికొందరు గురువారం శాంతియుతంగా ఒంటిమామిడిపల్లి



గ్రామంలో గల వినూత్నంగా మహా త్మా గాంధీకి వినతి పత్రం అందజే శారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి ఏడాది దాటిన ఇచ్చిన హామీలు అమలు చేయ కుండా రైతులను,ప్రజలను మభ్య పెట్టె ప్రయత్నం చేస్తూ మోసం చే స్తుందని మండిపడ్డారు.కల్లబొల్లి మాటలతో మోసపూరిత హామీ లతో గద్దెనెక్కి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఇచ్చిన హామీలు నెరవేర్చని యెడల ప్రజా క్షేత్రంలో తగిన గుణపాఠం చెప్పేం దుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మండల బిఆర్ఎస్ ఇంచార్జ్ గుజ్జ గోపాల్ రావు, సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చంద్రరావు,మాజీ జిల్లా కోఆప్షన్ నెంబర్ ఉస్మాన్ అలీ,గ్రా మ పార్టీ అధ్యక్షులు మామిండ్ల సం పత్, మాజీ ఎంపీటీసీ కద్దూరి రాజు , గ్రామ పార్టీ అధ్యక్షులు జక్కుల రా జు, తాటికాయల కుమార్, జన్ను రాజు, బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రఘువంశి, గోనె రాజు, మజ్జిగ రాములు, చెంచు ప్రతాప్,అజయ్,రాజు, రవి ప్రవీణ్ ,దిలీప్, మహేష్, రాజిరెడ్డి,కుమార్ తదిత రులు ఉన్నారు

## ఆర్టీసి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా గొలనకొండ వేణు

*నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త*



ఆర్టీసి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన గొలనకొండ వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జనగామ జిల్లా పట్టణంలో విజయ కాన్ఫరెన్స్ హాల్ జరిగిన ఆర్టీసి బీసీ ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ.నిరంజన్ గొలనకొండ వేణును ఆర్టీసి బీసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా వేణు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులందరిని రెగ్యులరేజ్ చేయాలి

### -టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్డూరు రాజు

*నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్స్, 129 మున్సిపలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్డూరు రాజు అన్నారు. గురువారం టియుసిఐ ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ నాగరాజుకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల యొక్క బేసిక్ వేతనం 2600గా నిర్ణయించి అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులందరికి పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ మున్సిపల్ కార్మిక నాయకులు రమేష్, క్రాంతి, టియుసిఐ జిల్లా నాయకులు జి.రవి, జి.సదానందం, భద్రాచారి,



## తాటి చెట్లను కాల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

*దుగ్గొండి, జనవరి 30, ప్రభాతవార్త*

తాటి, ఈత చెట్లను కాల్చి తమ గీత ఉపాధికి నష్టం కలిగించిన వారిపై



కఠిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం చలపర్తి గ్రామ అధ్యక్షులు ఏ.తిరుపతి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఇందుకు సంబందించి ఎక్సైజ్ సిఐకి వినతిపత్రాన్ని అందజేశారు. దుగ్గొండి మండలంలోని చలపర్తి కేశకుంట హరితహారంలో భాగంగా ప్రభుత్వ ఆబ్కారి శాఖ ఆధ్వర్యంలో పెట్టిన ఈత వనం సుమారు 1500 మొక్కలను, తాటి మొక్కలను నాటగా భూమి యజమాని ఆ వనాన్ని దగ్ధం చేశాడని సదరు వ్యక్తిపై చర్యలు తీసుకొని తిరిగి మొక్కలను నాటించాలని వారు కోరారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

*ఖానాపురం, జనవరి 30, ప్రభాతవార్త*

నాటుసారా నిర్మూలనకై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా



గురువారం ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో మండలంలోని నాజితండాలో తెల్లవారు జామున విస్తృత తనిఖీలను నిర్వహించి నాటు సారా తయారిదారులను పట్టుకున్నారు. ఈ దాడుల్లో 30 లీటర్ల నాటుసార స్వాధీనం చేసుకొని 1000 లీటర్ల చెక్కర పానకాన్ని ద్వంసం చేసి నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో నర్సంపేట ఎక్సైజ్ అధికారులు, వరంగల్ అర్బన్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఖానాపురం పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుల వినతి

*రఘునాథపల్లి, జనవరి 30 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో గురువారం స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి ఎర్రోళ్ల కుమార్ గౌడ్,మండల కోఆర్డినేటర్ మూసి పట్ల విజయ్ ఆధ్వర్యంలో నాయకులంతా కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలంటూ మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ నూనె ముంతల యాక స్వామి, జిల్లా యువజన నాయకుడు లోక్కుంట్ల సృజన్, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ముక్క పరుశురాములు, నాయకులు బండి కుమార్, ద్యావర యాకయ్య,కడారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

